వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

VOICE OF PRAJALU

TGTEL/25/A2649

తెలుగు దినపత్రిక

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, మార్చి 18, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌కు రష్యాలో చికిత్స... ఖండించిన ఇరాన్



ఇజ్రాయెల్‌తో కలిసి జరిపిన దాడుల్లో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తబా ఖమేనీ గాయపడినట్లు అమెరికా చెబుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో ఖమేనీకి చికిత్స అందించడం కోసం రష్యా రాజధాని మాస్కోకు తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్... ఖమేనీని వ్యక్తిగతంగా ఆహ్వానించారని వార్తలు వచ్చాయి. అయితే ఈ కథనాలను ఇరాన్ కొట్టిపారేసింది. రష్యాలోని ఇరాన్ రాయబారి కాజెమ్ జలాలీ ఈ వార్తలను తోసిపుచ్చారని 'టాస్' న్యూస్ ఏజెన్సీ తెలిపింది.

### ఢిల్లీలో ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో

# సీఎం రేవంత్ భేటీ

- రాజ్యసభ ఎంపీ వేం నరేందర్‌రెడ్డి పరిచయం
- పార్టీ-ప్రభుత్వ సమన్వయంపై చర్చలు
- రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై సమీక్ష
- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై దృష్టి
- సమన్వయ కమిటీ పనితీరుపై చర్చ
- కాంగ్రెస్ అధిష్టానం సూచనలు కీలకం
- నేడు సోనియా, రాహుల్‌తో భేటీ అవకాశం



న్యూఢిల్లీ, మార్చి 17: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో కీలక సమావేశాలు నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని సీఎం ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లకు పరిచయం చేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా ఆయన చేసిన సేవలను వివరించారు.

**అధిష్టానం అభినందనలు**

రాజ్యసభ సభ్యత్వం కల్పించినందుకు ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లకు నరేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీగా తనదైన ముద్ర వేసేలా పనిచేయాలని ఖర్గే సూచించినట్లు సమాచారం. ఈ భేటీలో తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలిసింది. ప్రభుత్వ పనితీరులో పార్టీ నేతల భాగస్వామ్యాన్ని పెంచాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.

**సమన్వయ కమిటీపై దృష్టి**

ఏఐసీసీ ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ పనితీరును మరింత చురుకుగా మార్చాలని ఖర్గే సూచించినట్లు తెలుస్తోంది. ప్రతి రెండు నెలలకోసారి కమిటీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిసే అవకాశం ఉంది. అలాగే రాష్ట్ర అభివృద్ధి అంశాలపై పలువురు కేంద్రమంత్రులతో కూడా సమావేశం కానున్నారు. ఈ భేటీలకు ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, సురేశ్ షెట్కార్ తదితరులు హాజరయ్యారు.



# మహిళా రుణాలపై రాజకీయ రగడ

## 57 వేల కోట్లపై కేటీఆర్ సవాల్

- రుణాలిచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న కేటీఆర్
- భట్టి రాజీనామా చేస్తారా? అంటూ ప్రతిసవాల్
- ఆరు గ్యారెంటీల ఫైల్‌పై ప్రశ్నల వర్షం
- మహిళా సంక్షేమ పథకాల అమలుపై విమర్శలు
- అసెంబ్లీలో ప్రభుత్వంపై తీవ్ర దాడి
- కాంగ్రెస్ హామీలపై నమ్మకం లేదన్న ఆరోపణ
- బడ్జెట్‌లో నిధుల కేటాయింపులపై డిమాండ్

హైదరాబాద్, మార్చి 17: మహిళలకు రూ.57 వేల కోట్ల రుణాలు ఇచ్చామని ప్రభుత్వం చెబుతోందని, అయితే అవి ఎప్పుడు, ఎక్కడ, ఎవరికిచ్చారో వివరాలు వెల్లడించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆ వివరాలను ఆధారాలతో చూపిస్తే ద

(మిగతా 2వ పేజీలో)



## వైమానిక దాడిలో భద్రతా చీఫ్ అలీ లరిజానీ మృతి..

::: అధికారికంగా ప్రకటించిన ఇరాన్

## తెలంగాణలో రానున్న 4 రోజులు వర్షాలు.. పలు జిల్లాలకు హెచ్చరిక







## హైదరాబాద్‌లో రూ.1,650 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా



### ఇజ్రాయెల్ సృష్టించిన ఈ యుద్ధంతో

# మనకేం ప్రయోజనం?

::: అమెరికా కీలక అధికారి రాజీనామా

ఇరాన్‌పై డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ఈ యుద్ధానికి మద్దతు ఇవ్వలేనంటూ అమెరికాకు చెందిన కీలక అధికారి ఒకరు రాజీనామా చేశారు. అమెరికా జాతీయ ఉగ్ర నిరోధక కేంద్రం డైరెక్టర్‌గా ఉన్న జో కెంట్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ మన దేశానికి తక్షణ ముప్పు ఏమీ కలిగించలేదని అన్నారు. ఇజ్రాయెల్ ఒత్తిడి కారణంగానే ఈ యుద్ధం ప్రారంభమైందని అన్నారు. యుద్ధం కోసం ఇజ్రాయెల్‌తో పాటు దాని శక్తిమంతమైన అమెరికన్ లాబీ నుంచి ఒత్తిడి వచ్చిందని ఆరోపించారు. తాను చాలా ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధం 18వ రోజుకు

(మిగతా 2వ పేజీలో)

# సీఎం వస్తారు... మీ నేతల్ని తీసుకురండి

- బీఫామ్‌పై పోటీ చేసిన వారందరికీ డ్రగ్స్ టెస్ట్ డిమాండ్
- బీఆర్ఎస్ పాలనలో మాదకద్రవ్యాల విస్తృతి అన్న ఆరోపణ
- కేసీఆర్, కేటీఆర్‌లను సభకు తీసుకురావాలన్న సవాల్
- కాంగ్రెస్ కూడా పరీక్షలకు సిద్ధమని ప్రకటన
- డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు
- మండలిలో తీవ్ర వాగ్వాదం..
- హామీల అమలుపై విపక్షాల విమర్శలు



హైదరాబాద్, మార్చి 17: రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్యపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ వాగ్వాదం నెలకొంది. ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులకు డ్రగ్స్ పరీక్షలు చేయించాలని సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం విస్తరించిందని మహేశ్ గౌడ్ ఆరోపించారు. యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, చిన్నపిల్లలు కూడా మాదకద్రవ్యాలకు బానిసలయ్యారని ఆందోళన

(మిగతా 2వ పేజీలో)



# మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో తొమ్మిది మంది అధికారులతో సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పామ్ హౌస్‌లో ఇటీవల మద్యం పార్టీ తీవ్ర కలకలం రేపింది. శనివారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకలో డ్రగ్స్ వినియోగిస్తున్నారనే సమాచారం రావడంతో ఈగల్ పోలీసులు ఆకస్మిక దాడులు చేశారు. 11 మందిని పరీక్షించగా

(మిగతా 2వ పేజీలో)

# బద్రుకా కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల విజయ ప్రభంజనం





హైదరాబాద్, మార్చి 17: దేశ గౌరవాన్ని కాపాడటంలో యువత ముందుండాలి. 'రైజింగ్ తెలంగాణ' నిర్మాణానికి తోడ్పడుతూ, 'విక్సిత్ భారత్ - 2047' లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలి" అని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ -చాన్సలర్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ శ్రీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం పేర్కొన్నారు.

మంగళవారం ఆయన సాన్నిధ్యంలో గ్రూప్ ఫోటో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం పరిధిలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు కంటింజెంట్ నాయకులు వైస్ -చాన్సలర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైస్ -చాన్సలర్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణ స్థాయిలో సామాజిక మార్పుకు దూతలుగా నిలవాలని, సమాజ సేవ, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని సూచించారు. సమగ్ర మరియు అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు తమ క్యాంప్ అనుభవాలను పంచుకొని, జాతీయ ఐక్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారి పాల్గొనడాన్ని వైస్-చాన్సలర్ అభినందిస్తూ, ఈ తరహా క్యాంపులు దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, సాహస స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే దేశంలోని వివిధ సంస్కృతులు, సంప్రదాయాలపై అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వైస్-చాన్సలర్‌తో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహిస్తూ తన శుభాకాంక్షలు తెలిపారు. బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ నుండి విశేషమైన విజయాలు నమోదయ్యాయి. డా. కె. మమత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు యుబిఏ కోఆర్డినేటర్, 2025లో హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు తెలంగాణ కంటింజెంట్ లీడర్‌గా ఎంపికయ్యారు. గజవాడ సాయిచరణ్, 2025లో హేమచంద్రాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీలో జరిగిన వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ప్రతినిధ్యం వహించారు.

బల్లేపు భార్గవి, అస్సాంలోని గౌహతిలో ఉన్న కుమార భాస్కర్ వర్మ సంస్కృత మరియు ప్రాచీన అధ్యయన విశ్వవిద్యాలయంలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపికయ్యారు. అద్దంకి సాయి శ్రీపాద్, హైదరాబాద్‌లోని దుండిగల్ ఎంఎల్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ కు ఎంపికయ్యారు. సెక్రటరీ శ్రీ శ్రీ కిషన్ బద్రుక, డైరెక్టర్ జనరల్ ప్రొ.అభిరామ కృష్ణ, ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ చైర్మన్ డా. బి. మోహన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డా పి వెంకటయ్య, మితేష్ కడాకీయ ఈ అవకాశాన్ని సాధించిన విద్యార్థులు మరియు అధ్యాపకులను అభినందించారు.

## డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు సూచించారు. మంగళవారం మినీ మీటింగ్ హాలులో ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా విద్యా,తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.ఎవ్వరైనా మాదకద్రవ్యాల రవాణా వినియోగం చేస్తే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం శిక్షా అర్హులు అవుతారని తెలిపారు.కాలేజీ, ఫ్యాక్టరీ లలో ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని, సూచించారు. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.మున్సిపల్ పరిధి, గ్రామపంచాతీ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం పై జరిగే దుష్ పరిణామాలపై ప్రజల ప్రచారం చేయాలన్నారు . చదువు మధ్యలో మానేసిన విద్యార్థులపై నిగా పెట్టాలన్నారు.జిల్లాలో గంజాయి రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి పోలీస్ శాఖ ద్వారా 7 కేసులు, ఎక్సైజ్ శాఖ ద్వారా 3 గంజాయి కేసు మొత్తం (8) కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.జిల్లా ఎస్పీ ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ కాలేజీ ,ఫ్యాక్టరీ, గ్రామాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటు పడకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బి ఏ సి సమావేశంలో ముఖ్యమంత్రి,మంత్రులతో కలసి పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- హైదరాబాద్ లోని అసెంబ్లీ లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్ లో బీఎస్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , పాల్గొన్నారు.



## సూరారం తెలుగు తల్లి నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం కాలనీ పరిధిలోని తెలుగు తల్లి నగర్‌లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోమ్మాన శ్రీధర్ రెడ్డి,సిద్దనోల సంజీవరెడ్డి, మైసి శ్రీనివాస్,ఆకుల హరికిరణ్,చందు,రాజు చారి,రాంచందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా అధ్యక్షునిగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి...

### న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహాయకారాలు అందజేస్తా

### - మాజీ మున్సిపల్ చైర్మన్..సీనియర్ న్యాయవాది కొలుపుల కమలాకర్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని మాజీ మున్సిపల్ చైర్మన్.. సీనియర్ న్యాయవాది కొలుపుల కమలాకర్, సహచర న్యాయవాదులను అభ్యర్థించారు. తనను బార్ కౌన్సిల్ అభ్యర్థిగా ఎన్నుకుంటే న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల్లో భాగంగా ఇంటి స్థలాలు, న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ కోసం, నూతన కోర్టులు, శాశ్వత లైబ్రరీ కోసం, మహిళా న్యాయవాదుల సంక్షేమం కోసం, జిల్లా కోర్టు అభివృద్ధి కోసం, తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మీ ఆత్మీయ మిత్రుడిగా, సహచర న్యాయవాదిగా మీ ముందుకు వస్తున్నానని..తనను మీ అమూల్యమైన ఓటు ద్వారా తనను బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని సీనియర్ న్యాయవాది కొలుపుల కమలాకర్ ఆత్మీయ మిత్రులను అభ్యర్థించారు.

## రాజీవ్ గృహకల్పలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణ

కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప తెలుగు తల్లి నగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మరియు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , ప్రముఖ నాయకులు పుప్పాల భాస్కర్ , సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం కమిటీ సభ్యులు నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి ఉత్సాహంగా వేడుకలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు అయిన పసుల కృష్ణ , శేఖర్ , స్వరూప రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , పసుల లక్ష్మి , బాలకృష్ణ , రామకృష్ణ , లక్ష్మణ్ , దేవిడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## 27న శ్రీ సీతారాముల శోభాయాత్ర విజయవంతం చేయండి

### బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్.గౌతంరావు

హైదరాబాద్, మార్చి 17: శ్రీరామ నవమి ఉత్సవ సమితి అంబర్పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల వారి శోభాయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శోభాయాత్ర కన్వీనర్ డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపునిచ్చారు. శోభాయాత్ర గోల్నాక డివిజన్ కన్వీనర్ ఎం.రమణ అధ్యక్షతన మంగళవారం సుందర్ నగర్, భావసార్ క్షత్రియ భవన్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. శోభాయాత్ర అంబర్ పేట మున్సిపల్ మైదానం వద్ద 27న శుక్రవారం మధ్యహ్నాం 3గంటలకు ప్రారంభమై కాచిగూడ చౌరస్తా వీరసావర్కర్ విగ్రహం వరకు సాగుతుందని ఆయన తెలిపారు. హిందూ బంధువులు, యువకులు, పార్టీలకతీతంగా శోభాయాత్రలో అందరూ పాల్గొని శ్రీసీతారాముల కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కేసరి నర్సింగ్ యాదవ్, డిఆర్ఎస్ నరేంద్ర ఆచారి, ఎస్.శ్రీధర్ గౌడ్, మూల రవీందర్, మల్లికార్జున్, రవి, అజయ్, రాజశేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## బడ్జెట్‌లో బీసీలకు రూ.25వేల కోట్లు కేటాయించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ కో -ఆర్డినేటర్ గుజ్జ సత్యం

హైదరాబాద్, మార్చి 17: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.25వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ కో -ఆర్డినేటర్ గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి ఏటా రూ.25వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించారని, కానీ ఇంత వరకు రూ.10వేల కోట్లకు మించి కేటాయించడం లేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు కేటాయించిన డబ్బులు కూడా సరిగ్గా ఖర్చు చేయడం లేదని, దీంతో బీసీల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా తెలంగాణలో బీసీల అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా కుటుంపడిందని ఆయన విమర్శించారు. బీసీలకు కొత్త పథకాలు లేవని, విద్యార్థులు ఫీజులు, స్కాలర్షిప్స్ చెల్లించడం లేదని అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేక చర్యలను వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలను విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో అణచివేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వచ్చే బడ్జెట్లో బీసీలకు రూ.25వేల కోట్లు నిధులు కేటాయించకుంటే బీసీలు సంఘటితంగా ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## ఉప్పల్ భగాయత్‌లోనే ఎంఎంసి ఆఫీస్ నిర్మాణం

### స్థలాన్ని పరిశీలించిన అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీలు

### సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన నేతలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ లోనే మూసీ ఒడ్డున(ఉప్పల్ బాగాయత్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్(ఎంఎంసీ) కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు మధుయాష్కీ గౌడ్ (ఎల్బీనగర్), తోటకూర వజ్రేష్ యాదవ్(మేడ్చల్), మందుముల పరమేశ్వర్‌రెడ్డి (ఉప్పల్) పేర్కొన్నారు.ఉప్పల్ భగాయత్‌లో 10 ఎకరాలలో రూ.98 కోట్లతో ఆధునిక హంగులతో చరిత్రలో నిలిచిపోయేలా ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయనున్నట్టుగా చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండేలా ఉప్పల్ లో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేసేందుకు అంగీకరించిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఈ మేరకు మంగళవారం మధుయాష్కీ గౌడ్ గారు తోటకూర వజ్రేష్,యాదవ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి మాజీ ఫ్లోర్ లీడర్, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి,ధన్పాల్,పావని రెడ్డి,డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు భగాయత్ లోని ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మాణం చేయబోయే స్థలాన్ని పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఉప్పల్ భగాయత్‌ను సంబంధిత విభాగాల అధికారులు ఎంపిక చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎంఎంసీ పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప్పల్ ప్రాంతం అనువైనదన్నారు. అన్ని నియోజకవర్గాల వారికి కూడా అందుబాటులో ఉంటుందన్నారు. దీంతోనే మూసీ ఒడ్డున ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసీ కార్యాలయాన్ని 10 ఎకరాలలో 98 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు కాంగ్రెస్ ముఖ్యులు పేర్కొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 18 మార్చి 2026

# ఎమ్మెల్యే మందుల సామెల్‌పై దాడి అనగరికం

## సిపిఐ,దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన



కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే): తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పై ఆర్ ఎస్ ఎస్,బీజేపీ గుండాల పై దాడిని నిరసిస్తూ నేడు జగతగిరిగుట్ట లాస్ట్ బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మందుల శామ్యూల్ పైన ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు పరుష పదజాలంతో తిట్టుకుంటూ ఇంటిపైన దాడి చేయడం అనాగరికమైన చర్యని జైశ్రీరామ్ అంటూ లంజాకొడకా అని తిట్టడం జై హిందూ మతం అంటూ ఎవరికి పుట్టినావు రా అని తిట్టడం అనేది వారి అహంకారానికి నిదర్శనం అని ఇది రాష్ట్రంలో బిజెపి చేస్తున్నటువంటి కుల రాజకీయాలని బ్రాహ్మణులను తిడితే మొత్తం హిందూ మతాన్ని తిట్టినట్టు ప్రచారం చేసుకోవడం ఈ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడమేనని ఇలాంటి సంఘటనలు జరగడం వెనకాల మనువాద గుండాల హస్తముందని దీనికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వాళ్ళ మాటలు కూడా తోడ్పాటు ఇస్తున్నాయని మంచిగా ఉన్నటువంటి రాష్ట్రాన్ని విద్వేషాలకు పెంచుతున్నటువంటి బిజెపి ఆర్ఎస్ఎస్ ఈ సంఘటనతో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. హిందూ మతం పేరుతోటి దాడులు చేయడం మతాన్ని రాజకీయంగా వాడుకోవడం, హిందూ మతం అంటే కేవలం బిజెపి అన్నట్టు ప్రచారం చేసుకోవడం హిందూ మతాన్ని కించపరచడమేనని బండి సంజయ్ ఈ కుట్ర దాడి వెనకాల ఉన్న వారందరూ రాష్ట్రంలోని దళిత బహుజనులకు క్షమాపణలు చెప్పాలని, దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత బహుజనులతో పాటు సిపిఐ కూడా బిజెపికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సీనియర్ నాయకులు లింగయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాదిగ జర్నలిస్టు నాయకులు రామస్వామి తొండ వెంకట్ గణేష్ నరేష్, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బాబు వల్లూరి బాబు,వెంకటేష్ సోమయ్య, హిందూ బిసి మహాసభ నాయకులు నరహరి, జై భీమ్ నాయకులు అల్వాల భాస్కర్,పరుశరాములు అశోక్ అరుణ్ సిపిఐ నాయకులు ఇమామ్,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట కొండపై వెలసిన దేవాలయాలపై అర్‌ఐ కలీంకి కక్ష

కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మండల అర్‌ఐ కలీం కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తూ, ధర్మంగా ఉన్న హిందూ దేవాలయాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై నిరసన వ్యక్తం చేయబడింది. కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ ఎమ్మార్వో కి కుత్బుల్లాపూర్ బీజేపీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్‌ఐ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తెలంగాణ మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, గరిగే శేఖర్ ముదిరాజ్, సదానందం, బీజేపీ సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి,126 డివిజన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ గండి రాజ యాదవ్ , ప్రమోద్ జీ, అరుణ్ జీ, సోను సింగ్, రాజేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీహరి గుప్తా, శ్రీకాంత్ యాదవ్, కుమార్ యాదవ్, పరశురాం టెంపుల్ సభ్యులు, సహస్ర కాత్య వీరాంజనేయ స్వామి టెంపుల్ సభ్యులు, హిందూ ధర్మ రక్షక బంధువు రమేష్ గుప్తా, వారి మిత్రబృందం పాల్గొన్నారు.



## ప్రగతి నగర్‌లో అనధికార నిర్మాణాలపై కూల్చివేత చర్యలు



కుత్బుల్లాపూర్ మార్చ్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రగతి నగర్‌లో అనధికార నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, ఏసీపీ మరియు టీపీఎస్ అధికారుల ఆధ్వర్యంలో కూల్చివేత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్లాట్ నం. 1/ఌా, రెడ్డి అవెన్యూ, అలాగే ప్లాట్ నంబర్లు 27, 28 (భాగం), 41పీ, 42లకు సంబంధించిన నిర్మాణాలు, అలాగే రుద్ర ఇన్‌ఫ్రా పరిధిలోని ప్లాట్ నం. 227లో ఉన్న అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు.



## కూకట్‌పల్లిలో కోటి రూపాయల దోపిడీ కేసు ఛేదనం

**- 24 గంటల్లోనే నిందితులు అరెస్ట్**

**- కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతీరాజ్**

కూకట్ పల్లి; మార్చి 17(వాయిస్ టుడే): కూకట్‌పల్లి పరిధిలో సంచలనం సృష్టించిన రూ. 1 కోటి దోపిడీ కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి సహా నలుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ. 77.39 లక్షల నగదు, 39,195 ఫ్లైట్ టికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు కూకట్‌పల్లి జోన్ డీసీపీ రీతీరాజ్ తెలిపారు. ఈ వేగవంతమైన చర్యకు పోలీసులు ప్రశంసలు అందుకుంటున్నారు. హవాలా నగదుపై కన్నేసిన సూత్రధారి బహదూర్‌పురాకు చెందిన ఖుస్రోద్దీన్ తన యజమాని పంపించిన హవాలా నగదుపై కన్నేసి, దానిని దోచుకునేందుకు పథకం రచించాడు. తన స్నేహితుడు ఒమర్ షరీఫ్ గ్యాంగ్‌తో కలిసి ముందస్తుగా స్కెచ్ వేసి దోపిడీకి పాల్పడ్డాడు. కళ్ళల్లో మిరపపొడి చల్లి దోపిడీ గత రాత్రి కోటి రూపాయల నగదుతో వెళ్తున్న సమయంలో కూకట్‌పల్లి వద్ద పిల్లర్ నంబర్ 836 దగ్గర నిందితులు బాధితులను అడ్డగించి, ఖుస్రోద్దీన్ మరియు అజీముద్దీన్ కళ్లలో మిరపపొడి చల్లి నగదుతో పరారయ్యారు. ఈ ఘటనతో ప్రాంతంలో కలకలం రేగింది. సమాచారం -- పోలీసుల చాకచక్యం ఘటనపై వెంటనే స్పందించిన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన సీసీటీఎన్ఎస్ విభాగం కానిస్టేబుల్ సమాచారం అందించడంతో సిఐ సుబ్బారావు బృందం రంగంలోకి దిగింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులు వదిలేసిన హోండా యాక్టివా వాహనాన్ని ఆధారంగా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఆధారంగా పట్టివేత సీసీటీవీ ఫుటేజ్‌ను విశ్లేషించిన పోలీసులు నిందితులు శంషాబాద్ విమానాశ్రయంలో ఉన్నట్లు గుర్తించారు. వారు లక్నోకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలోనే పోలీసులు వేగంగా స్పందించి అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితులు ఈ కేసులో ఒమర్ షరీఫ్, గౌస్ సద్దాం, హమీద్, ఖుస్రోద్దీన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం గాలింపు కొనసాగుతోంది. బాధితుడే సూత్రధారి ఈ కేసులో ముఖ్యమైన విషయం ఏమిటంటే, బాధితుడిగా నటించిన ఖుస్రోద్దీన్ నే అసలు సూత్రధారి అని పోలీసులు వెల్లడించారు. డబ్బుల ఆశతో ఈ దోపిడీకి పథకం రచించినట్లు విచారణలో బయటపడింది. పోలీసులపై ప్రశంసలు కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితులను పట్టుకున్న కూకట్‌పల్లి పోలీసులు, సీసీఎస్ బృందాన్ని డీసీపీ అభినందించారు.



## తెలంగాణను అవినీతి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కు వినతి**

హైదరాబాద్ : మార్చి 17;( వాయిస్ టూ డే): తెలంగాణ రాష్ట్రాన్ని అవినీతినేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను కలిసి వినతి పత్రం అందజేశరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ తెలిపారు. అనంతరం బీసీ సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా బాణాల అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాలో అవినీతి లేకుండా నిర్మూలించాలని భూ దందాలు కబ్జాలు ఎన్నికల్లో డబ్బులు ప్రభావితం చేయడంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.



## పోలీస్ స్టేషన్ మార్పుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకే ఉత్తుత్తి ప్రకటనలు...**

**సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్...**

సికింద్రాబాద్, మార్చి 17 (వాయిస్ టుడే (ప్రతినిధి): మార్పు ప్రజలకు మరింత మేలు జరిగేలా ఉండాలి కానీ పునర్విభజనల పేరిట, ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాల వల్ల అడ్డగుట్టలో శాంతిభద్ర తో సమస్యలు తలెత్తుతున్నాయని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అడ్డగుట్ట పరిధిని తుకారంగేట్ పోలీస్ స్టేషన్ లోనే కొనసాగించాలని లాలాగూడ పీఎస్ పరిధికి మార్చొద్దని అడ్డగుట్ట ప్రజలు వివిధ రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తుకారంగేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే సుమారు మూడు కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సాయంత్రం, రాత్రి సమయాలలో మహిళలు వృద్ధులు వెళ్లాలన్న సరియైన రవాణా సౌకర్యం లేదని, ఇండెక్స్ బోర్డులు వీధి దీపాలు లేవని ఎన్ని విధాలుగా చెప్పినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అనేక సంఘాలు ఏకమై ఉధృతమైన ఉద్యమాన్ని చేపడుతున్నాయని ఈ ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకు పోలీస్ అధికారులు ఉత్తుత్తి ప్రకటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు.

పోలీస్ స్టేషన్ మార్పుపై నెలలుగా అభ్యంతరాలు వస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అడ్డగుట్టను తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ నాయకులు కొమురెల్లి బాబు, పాకాల యాదగిరి, గౌరీ నాగరాజ్, సయ్యద్ గౌస్, శ్రీహరి, ఎల్లయ్య బాలరాజు, వంశీ, దస్తగిరి, సింగారయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన బంగారు గొలుసును యజమానికి అందజేసిన గచ్చిబౌలి పోలీసులు



శేరిలింగంపల్లి, మార్చి 17 (వాయిస్ టుడే): గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు పోలీసు సిబ్బంది తమ నిజాయితీని చాటుతూ పోయిన బంగారు గొలుసును యజమానికి సురక్షితంగా తిరిగి అందజేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ బి. శివకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె. బాలరాజు ఆదేశాల మేరకు కానిస్టేబుల్ బన్నే అనంతయ్య (PC-5964), హోమ్ గార్డ్ వెంకట్ రాములు (HG-303) మార్చి 14, 2026న బ్లూ కోల్ట్ నైట్ పట్రోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. రాత్రి సుమారు 1:30 గంటల సమయంలో కొండాపూర్‌లోని శరత్ సిటీ మాల్ సమీపంలో పట్రోలింగ్ నిర్వహిస్తుండగా, మాల్ గేట్ ముందు రోడ్డుపై ఒక బంగారు గొలుసు కనిపించింది.

దీనిని వెంటనే స్వాధీనం చేసుకున్న పోలీసులు నైట్ డ్యూటీ ఆఫీసర్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె. శశిపాల్ రెడ్డికి సమాచారం అందించారు. అనంతరం ఆ గొలుసును గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. తరువాత మహేశ్వరం నివాసి బాలకృష్ణ (28) తన బంగారు గొలుసు పోయిందని ఫిర్యాదు చేస్తూ పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. అతను సమర్పించిన పత్రాలు, ఫోటోలు ఆధారంగా పోలీసులు పరిశీలించి, ఆ గొలుసు అతనిదేనని నిర్ధారించారు. అనంతరం సబ్ ఇన్‌స్పెక్టర్ బి. శివకుమార్ రెడ్డి సమక్షంలో ఆ గొలుసును బాలకృష్ణకు అందజేశారు. తన పోయిన ఆభరణాన్ని తిరిగి పొందిన బాలకృష్ణ, పోలీసుల నిజాయితీ, వెంటనే స్పందించిన తీరుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంద్రానగర్‌లో పాదయాత్ర..

**ప్రజా సమస్యల పరిష్కారానికి బండి రమేష్ హామీ**

కూకట్‌పల్లి: మార్చి 17(వాయిస్ టుడే) ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంద్రానగర్ బస్తీలో పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల ముఖ్యమంత్రి కూకట్‌పల్లి పర్యటన సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సీఎం ఆదేశాల మేరకు బండి రమేష్ బస్తీ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, త్రాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల సమస్యలను వివరించారు. కొత్త విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని కూడా విన్నవించారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఇప్పటికే అనుమతులు వచ్చినప్పటికీ మధ్యలో ఆపివేశారని తెలిపారు.

దీనిపై స్పందించిన బండి రమేష్, అనుమతులు ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఐడీపీఎల్‌కు చెందిన భూములను కొంతమంది అక్రమంగా కబ్జా చేసి విక్రయిస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, ప్రభుత్వం ఇప్పటికే విచారణ ప్రారంభించిందని, నివేదిక వచ్చిన వెంటనే ఎవరైనా కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కబ్జా చేసిన భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మధు గౌడ్, సోను, పులి శివ గౌడ్, నరేందర్, తిరుపతయ్య, సత్యం, శంకర్ గౌడ్, ఏ రాజు, బి రాజు తదితరులు పాల్గొన్నారు.




## హెల్త్‌కేర్ రంగంలో సత్తా చాటిన ఫాతిమా

**ప్రతిష్టాత్మక అవార్డు అందజేత**

కూకట్ పల్లి : మార్చి 17(వాయిస్ టుడే) వైద్య రంగంలో విశేష సేవలు అందించినందుకు డాక్టర్ ఐమాన్ ఫాతిమా కు ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని లే మెరిడియన్ హోటల్‌లో నిర్వహించిన గ్లోబల్ హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ అవార్డ్స్ ఁ సమ్మిట్ 2026 సందర్భంగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. వైద్య రంగంలో చేసిన కృషి, సాధించిన విజయాలను గుర్తిస్తూ ఈ గౌరవం ప్రదానం చేశారు. ఈ సమ్మిట్‌లో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు, మార్కెట్ గతిశీలత, డిజిటల్ టెక్నాలజీ ప్రభావంపై నిపుణులు చర్చించారు. అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ ఐమాన్ ఫాతిమా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ముఖ్యంగా మైక్రోబయాలజీ రంగంలో ఈ అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ తక్షణమే చొరవ తీసుకావాలి

## ఔట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలి...

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహ్మా...



సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): గాంధీ ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న 300 మంది నర్సింగ్ సిబ్బంది కి గత రెండు నెల నుండి జీతాలు అందక అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, తక్షణమే గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ చొరవ తీసుకావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ కోరారు. ఈ మేరకు మంగళవారం గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి ఔట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి జీతాలు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలుగా గాంధీ ఆసుపత్రిలో నర్సింగ్ సిబ్బంది ఔట్సోర్సింగ్ విధానం ద్వారా విధులు నిర్వహిస్తున్నారని, ప్రతినెల జీతాల కై అడుక్కునే పరిస్థితి కొనసాగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు చెల్లించాలి అనే నిబంధనలను మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నూతన కాంట్రాక్టర్లు వచ్చి మూడు నెలలు కావస్తున్న ఆసుపత్రి అధికారులు ఇప్పటికి కాంట్రాక్టర్లకు అటెండెన్స్ లు పంపకుండా అగ్రిమెంట్లు చేయకుండా ఉండటం కూడా జీతాలు రాకపోవడానికి ఒక కారణం అని అన్నారు. అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ సిబ్బంది వారి నెల జీతం కూడా ఏ నెల కానెల రాకపోవడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవటం జరుగుతుందని, వీరి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్లు ఏమాత్రం చొరవ చూపకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇవ్వటం వలన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని కోరారు. రానున్న ఉగాది పండుగను దృష్టిలో ఉంచుకొని రెండు రోజుల్లో ఈ ఉద్యోగులకు జీతాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆసుపత్రి నర్సింగ్ సిబ్బంది సుందరమ్మ, నాగమణి, శాంతి, ఉపేంద్ర, అనిలా, సరిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## కుళ్ళిన, కల్తీ చికెన్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

### 610 కిలోల కుళ్లిన మాంసం స్వాధీనం



సికింద్రాబాద్, మార్చి 17 వాయిస్ టుడే ప్రతినిధి: నిల్వ ఉంచిన కుళ్లిన చికెన్‌ను విక్రయిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న చికెన్ సెంటర్ పై తనిఖీ నిర్వహించి ఓ నిందితున్ని అదుపులోకి తీసుకున్న ఘటన వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ బాపూజీ నగర్‌లోని 'ఏ-1 ఫ్రెష్ చికెన్ మార్ట్' (ఆా-1 ఖీతీవంప్త జష్ట్రఅఎెనవఅ మీఖితీ) యజమాని షేక్ షకీల్ తండ్రి జమీన్ మీయా నవాబుపేట నివాసి. అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ ఉంచిన ఫ్రోజన్ చికెన్‌ను స్థానిక ప్రజలకు, చిన్న వ్యాపారులకు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం వారసిగూడ సబ్ ఇన్‌స్పెక్టర్ కె. రామచంద్ర రెడ్డి తన సిబ్బంది, స్వతంత్ర సాక్షులతో కలిసి సదరు చికెన్ సెంటర్‌పై ఆకస్మిక తనిఖీ నిర్వహించి సుమారు 610 కిలోల చికెన్ అత్యంత అపరిశుభ్రమైన స్థితిలో నిల్వ ఉంచినట్లు గుర్తించారు. నిల్వ ఉంచిన మాంసం పూర్తిగా కుళ్లిపోయి, దుర్వాసన వెదజల్లుతోంది. ఆ ప్రదేశంలో ఎలుకలు, పిల్లుల సంచారం ఉండటంతో మాంసం పూర్తిగా కలుషితమైందన్నారు. సదరు చికెన్ షాపు ట్రేడింగ్ లైసెన్స్ ఏడాది క్రితమే ముగిసినప్పటికీ, నిందితుడు నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ జోన్ డిసిపి కె. రక్షిత కృష్ణమూర్తి ఆదేశాల మేరకు, చిలకలగూడ ఏసిపి కె. శశాంక్ రెడ్డి పర్యవేక్షణలో వారసిగూడ ఇన్‌స్పెక్టర్ జి. రాజేందర్ గౌడ్, ఎస్.ఐ కె. రామచంద్ర రెడ్డి, సిబ్బంది ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు.

**ప్రజా ఆరోగ్యానికి ముప్పు..**

మానవ వినియోగానికి పనికిరాని కుళ్లిన మాంసాన్ని నిందితుడు తెలిసి కూడా విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడనీ, ప్రజా ఆరోగ్యానికి ముప్పు కలిగించే పదార్థాలను విక్రయించినా, నీలువ ఉంచిన ఉపేక్షించేది లేదనీ చట్టపరంగా చర్యలు తీసుకోకూడదని పోలీసులు హెచ్చరించారు.

## పేదలకు వరం అమృత భారత్ ట్రెయిన్‌లు

### దేశవ్యాప్తంగా 133 అమృత భారత్ ట్రెయిన్‌ల తయారీ వేగం...

### రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్...




సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశవ్యాప్తంగా 133 అమృత భారత్ ట్రెయిన్‌ల తయారీ వేగంగా కొనసాగుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రెయిన్ లను ప్రత్యేకంగా రూపకల్పన చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తక్కువ ధరలో ప్రయాణం అందించడమే కాకుండా, మెరుగైన సౌకర్యాలు, శుభ్రత, సౌకర్యవంతమైన సీట్లు వంటి అంశాలు ఈ ట్రెయిన్‌ల ప్రధాన ప్రత్యేకతలుగా ఉంటాయని చెప్పారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతికతతో ఈ ట్రెయిన్‌లను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, వేగవంతమైన, సురక్షిత ప్రయాణాన్ని అందించేందుకు ఈ ట్రెయిన్‌లు సిద్ధమవుతున్నాయన్నారు. దీర్ఘదూర ప్రయాణాలకు అనుకూలంగా ఉండేలా వీటిని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రైల్వే శాఖ అభిప్రాయం ప్రకారం, ఈ అమృత భారత్ ట్రెయిన్‌లు దేశంలోని ప్రతి పేద కుటుంబానికి వరంగా మారనున్నాయి. చౌకగా, సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తాయని మంత్రి పేర్కొన్నారు.




## గురుకులాల రద్దు ప్రతిపాదనలు

# ఆమోదయోగ్యం కావు

### బడ్జెట్ పెంచకుండా విద్యాసంస్థలను బలోపేతం చేయలేం...

### ఉన్నత విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఆర్ లింబాద్రి...

### విస్తృతస్థాయి చర్చ జరగాలి: ప్రొఫెసర్ కోదండరాం...

సికింద్రాబాద్, మార్చ్ 17 వాయిస్ టుడే ప్రతినిధి: ఉత్తమ ఫలితాలు అందిస్తున్న గురుకులాలను రద్దు చేయాలన్న తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులు ఆమోదయోగ్యం కావని వాటిని తిరస్కరించాలని ఉన్నత విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఆర్ లింబాద్రి అన్నారు. ఈ మేరకు మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో కె.కేశవరావు, వేణుగోపాల్, పివిఎస్ ఎన్ రాజు ల అధ్యక్షతన. ఫోరమ్ ఫర్ డిబేట్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఉన్నత విద్యా కమిటీ మాజీ చైర్మన్ ఆర్ లింబాద్రి, ప్రొఫెసర్ కోదండరాం,ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలు సాధిస్తూ బాలికల ఎన్రోల్మెంట్ పెంచుతున్న గురుకులాలను రద్దు చేయమనడం తిరోగమన చర్య అవుతుందన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను ఏకపక్షంగా మార్పు చేసే విధంగా విద్యా కమిషన్ సిఫార్సులు ఉన్నాయని విద్యారంగానికి బడ్జెట్ పెంచకుండా విద్యాసంస్థలను బలోపేతం చేయలేమనీ అన్నారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. విద్యా కమిషన్ సిఫార్సు లపై విస్తృత స్థాయి చర్చ జరగాలని, ఆమోదయోగ్యమైన అంశాల అమలుకు రాజకీయపరమైన ఒత్తిడి జరగాలని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెంచే విధంగా విద్యావ్యవస్థ ఉండాలని విద్యారంగానికి బడ్జెట్ పెంచాలని తగిన సంసిద్ధత లేకుండా పూర్వ ప్రాథమిక విద్య తరగతులు ప్రారంభించడం సరికాదన్నారు. ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యా బోధనలో సరైన శిక్షణ పొందిన ఉపాధ్యాయు లనే నియమించాలని నివేదికలో కొన్ని మంచి సూచనలు ఉన్నప్పటికీ వాటికి అమలుకు సంబంధించిన కార్యాచరణ సరిగ్గా లేదన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రతిపాదన వలన సుమారు 20 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతబడతాయని, ఇది విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకమని పలువురు వక్తలు అన్నారు.

## రోగులను మత్తులో ముంచి దోచుకుంటున్న కిలేడీ డాక్టర్ అరెస్ట్




సికింద్రాబాద్, మార్చ్ 17 వాయిస్ టుడే ప్రతినిది: వివిధ ఆసుపత్రులలో వైద్య నిపుణురాలి గా నటిస్తూ, రోగులకు మత్తుమందు ఇచ్చి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలను అపహరిస్తున్న ఒక మహిళను, ఆమెకు సహకరిస్తున్న ఆమె భర్తను సికిందరాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్, మార్కెట్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. పోలీసు వివరాల ప్రకారం నిందితురాలు గౌండ్ల శిరీష (25): భర్త: ఎడులపల్లి సాయి కుమార్ గౌడ్. నవాబ్‌పేట మండలం, వికారాబాద్ జిల్లా నివాసి, ఈమె ఫార్మ్-డి విద్యార్థిని, ఎడులపల్లి సాయి కుమార్ గౌడ్ (30): తండ్రి: అశోక్ గౌడ్, వృత్తి: వ్యాపారం. నవాబ్‌పేట మండలం, వికారాబాద్ జిల్లా నివాసులు ఆర్థిక ఇబ్బందుల వల్ల సులభంగా డబ్బు సంపాదించేందుకు తన భర్తతో కలిసి ఆసుపత్రులలో దొంగతనాలకు ప్లాన్ చేసింది. తన వైద్య పరిజ్ఞానంతో వృద్ధ మహిళా రోగులను లక్ష్యంగా చేసుకునీ, డాక్టర్ ఆప్రాన్ ధరించి ఆసుపత్రిలోకి ప్రవేశించి, తన వెంట తెచ్చుకున్న 'డయాజెపామ్' అనే మత్తు ఇంజక్షన్‌ను బాధితులకు ఇచ్చేది. వారు స్పృహ కోల్పోయిన తర్వాత వారి బంగారు ఆభరణాలను దొంగిలించి పరారయ్యేది. దొంగిలించిన సొమ్మును విలాసాలకు, షాపింగ్‌కు ఖర్చు చేసేవారన్నారు. గత మార్చి 11న సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో, చందానగర్‌లోని సిటిజన్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వీరు ఇదే తరహాలో చోరీలకు పాల్పడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల్ని మంగళవారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 11 తులాల బంగారు ఆభరణాలు, ఒక మారుతీ సుజుకీ బాలెనో కారు. రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సికిందరాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జె. రాజశేఖర్, మార్కెట్ పి.ఎస్. ఎస్.హెచ్.ఓ.వి. రామచందర్, డి.ఐ. ఎస్.ఎం. బషీర్ అహ్మద్, ఎస్.ఐ. పి. జ్ఞానదీప్, సి.హెచ్. నరేష్ లతో కూడిన బృందం ఈ నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు.




## ట్రాన్స్ జెండర్ బిల్లు 2026ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

### తెలంగాణ ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్...

సికింద్రాబాద్, మార్చి 17 వాయిస్ టుడే ప్రతినిధి: ట్రాన్స్ జెండర్ల అస్తిత్వం పై బిజెపి ప్రభుత్వం అప్రకటిత యుద్ధం చేస్తుందని తెలంగాణ ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్ మండిపడింది. తక్షణమే కేంద్ర ప్రభుత్వం 2026 ట్రాన్స్ జెండర్ బిల్లును వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బాగ్లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్ల అస్తిత్వం పై కేంద్ర ప్రభుత్వం అప్రకటిత యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు మోనాలిసా మాట్లాడుతూ.. ఈ చట్టం ప్రజాస్వామ్య విరుద్ధం గా ఉందని, సుప్రీంకోర్టు తీర్పు ను సైతం ధిక్కరిస్తుందని అన్నారు. ఈ చట్టం వల్ల ట్రాన్స్ జెండర్ ల హక్కులు హరించబడుతున్నాయన్నారు. హక్కును కాల రాసే ఏ చట్టాన్ని అయినా తిప్పి కొట్టడమే ప్రజాస్వామిక హక్కు అని అన్నారు. ట్రాన్స్ జెండర్ హక్కులను కాలరాస్తే కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. ఆల్ ఇండియా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ప్రతినిధి రచన ముద్రబోయిన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ కొత్త నిబంధనలు ట్రాన్స్‌జెండర్ల ను మరింత వివక్షకు గురిచేసేలా ఉందన్నారు. మా గుర్తింపును మేమే నిర్ణయించుకునే హక్కును ప్రభుత్వం లాక్కోవాలని చూస్తోందనీ, ఈ అప్రకటిత యుద్ధాన్ని మేం ఐక్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. వివాదాస్పద 2026 ట్రాన్స్‌జెండర్ బిల్లును తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ట్రాన్స్‌జెండర్లకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రక్షణ కల్పించాలని కోరారు. సాంస్కృతిక, సామాజిక రంగాల్లో ట్రాన్స్‌జెండర్ల పై జరుగుతున్న అణచివేతను అడ్డుకోవాలని అన్నారు. త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మేధావులు ప్రజాసంఘాలు సామాజిక సంఘాలు సహకారంతో ఉద్యమాన్ని చేపడతామన్నారు. మార్చి 18 న ధర్నా చౌక్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ హక్కుల కార్యకర్తలు.. రింకు , పప్పీ , సోనా రాథోడ్, అక్షర, నిత్య, వాసవి, శృతి, సిల్క్ అప్పు, అభి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలి

### చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ...



సికింద్రాబాద్, మార్చ్ 17 వాయిస్ టుడే ప్రతినిది : రాష్ట్ర బడ్జెట్లో వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అధ్యక్ష, కార్యదర్శి నాయకులు యం.వి రమణ, గోరెశీకల నర్సింహా , లెల్లెల బాలకృష్ణ, పైళ్ల ఆశయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్, ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర బడ్జెట్లో వృత్తిదారుల సంక్షేమానికి 25వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బడ్జెట్లో కేటాయించిన నిధులను మొత్తం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో వృత్తిదారులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. వృత్తి దారులందరికీ పెన్షన్, ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు, బీసీ సబ్ ప్లాన్ చట్టంచేయాలన్నారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్గీకరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు మత్స్య ఫెడరేషన్ చైర్మన్ కొప్పు పద్మ, వివిధ సంఘాల నాయకులు ఉడుత రవీందర్ ఏదునూరి మాదర్, వనం శాంతి కుమార్, గంజి మురళి, చాంద్ పాషా, ప్రసాదం విష్ణు, అమీర్ పేట మల్లేష్, వివిధ జిల్లాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో తెలంగాణ వ్యవసాయం స్వర్ణయుగం

## రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ (వాయిస్ టుడే): రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనను ప్రశంసిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ద్రవ్య వినిమయ బిల్లు 2026-27పై జరిగిన చర్చలో మాట్లాడుతూ, కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగం గొప్పగా అభివృద్ధి చెంది "స్వర్ణయుగం"గా వర్ధిల్లిందని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని ప్రణాళికాబద్ధంగా పునరుద్ధరించి దేశానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించిన రైతుబంధు పథకం ప్రపంచంలోనే ప్రత్యేకమని కొనియాడారు. అలాగే కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి వనరులు పెరిగి, చెరువులు నిండి భూగర్భ జలాలు మెరుగుపడ్డాయని తెలిపారు. ఉచిత విద్యుత్, సాగునీటి సదుపాయాలతో రైతులు సమృద్ధిగా పంటలు పండించారని చెప్పారు.



అయితే ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ, కాంగ్రెస్ ఇచ్చిన రుణమాఫీ హామీలు అమలు కాలేదని, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు సరిగా అందడం లేదని విమర్శించారు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో కోతుల సమస్య తీవ్రంగా ఉందని, రైతులు పంటలు పండించలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొంటూ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి సమాన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, రైలు-రోడ్డు మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజల పన్నుల ద్వారా వచ్చిన నిధులు సక్రమంగా వినియోగం కావాలని, సహకార వ్యవస్థ బలోపేతం కావాలని ఎంపీ వద్దిరాజు సూచించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 18 మార్చి 2026

## ఝరాసంగం జామా మస్జిద్‌లో భక్తిశ్రద్ధలతో 'షబ్-ఎ-ఖదర్' వేడుకలు

**ఖురాన్ పూర్తి చేసిన హాఫిజ్ ముఫ్తీ ఫిర్దోస్‌కు ఘన సన్మానం**



ఝరాసంగం ఝరాసంగం, మార్చి 17(వాయిస్ టుడే): మండల పరిధిలోని ఝరాసంగం గ్రామంలోని చారిత్రాత్మక జామా మస్జిద్ అలంగీర్‌లో షబ్-ఎ-ఖదర్ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంజాన్ మాసంలోని అత్యంత పవిత్రమైన 27వ రాత్రిని పురస్కరించుకుని మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేశారు.

హాఫిజ్ ముఫ్తీ ఫిర్దోస్‌కు సన్మానం: ఈ ఏడాది రంజాన్ ప్రారంభమైన 27 రోజుల్లోనే పవిత్ర ఖురాన్ గ్రంథ పారాయణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా, హాఫిజ్ ముఫ్తీ ఫిర్దోస్‌ను గ్రామ ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక మార్గంలో ఖురాన్ పఠనాన్ని పూర్తి చేసినందుకు గాను, మస్జిద్ కమిటీ సదర్ సయ్యద్ మజీద్ ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ శుభం కలగాలని ముఫ్తీ ఫిర్దోస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు అమీరుద్దీన్, యూసుఫ్, గ్రామ ముస్లిం పెద్దలు మహిద్దీన్ సబ్, లియాఖత్, అలీ, అశ్రఫ్ అలీ, నిసార్ అహ్మద్, వహీద్ అలీ, ఖాయముల్ హక్, ఖలీల్, తాజ్, షౌకత్ అలీ, ఇస్మాయిల్, తస్లీం, జాకిర్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు మరియు యువకులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా

కరీంనగర్ (వాయిస్ టుడే): కరీంనగర్ బార్ అసోసియేషన్ 2026-2027 సం . కాను ఈ నెల 26 న జరిగే ఎన్నికల నేపథ్యం లో సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థుల జాబితా ను మంగళవారం ఎన్నికల అధికారి ముత్తోజు రామ కృష్ణ చారి ప్రకటించారు. అధ్యక్ష పదవికి కొండల్ రెడ్డి ఈ, లక్ష్మన్ జి, సజన్ కుమార్ పి, ఉపాధ్యక్ష పదవికి (జనరల్) భూం రెడ్డి యస్, శ్రీధర్ రావు యస్ , శివ కుమార్ బి, సయ్యద్ సాబిర్, ఉపాధ్యక్ష పదవికి ( మహిళ) గీతా రాణి జే, తిరుమల దేవి యం, ప్రధాన కార్యదర్శి పదవికి అరుణ్ కుమార్ కె, చంద్ర మౌళి కె , కిరణ్ కుమార్ సి హెచ్, తిరుపతి కె, జాయింట్ సెక్రటరీ ( జనరల్) పదవికి దేవ కిషన్ యస్, శ్రీనివాస్ పి, కోశాధికారి పదవికి మల్లా రెడ్డి యమ్, ప్రభాకర్ యస్, రవీందర్ యం, శ్రీధర్ కె, స్వామి బి , లైబ్రరీ సెక్రటరీ పదవికి మొహ్మద్ కబీరుద్దీన్, మునీష్ యు, రాజేశ్ బి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పదవికి హరీశ్ కుమార్ కె, శ్రీకాంత్ బి, సీనియర్ ఈ సి మెంబర్ 30 ఏండ్ల సీనియారిటీ పదవికి మదన్ బాబు యం , ప్రభాకర్ రావు పి, సీనియర్ ఈ సి 20 ఏండ్ల సీనియారిటీ పదవికి ఇద్దరు, సీనియర్ ఈ సి 10 ఏండ్ల సీనియారిటీ మహిళ పదవికి ఇద్దరు, జూనియర్ ఈ సి ( జనరల్) పదవికి ఎనిమిది మంది, జూనియర్ ఈ సి ( మహిళ) పదవికి ఐదుగురు పోటీ చేస్తున్నట్లు, జాయింట్ సెక్రటరీ ( మహిళ) పదవి అనురాధ యం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామ కృష్ణ చారి తెలిపారు.

## రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ కి ప్రత్యేక అధికారులను నియమించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 17 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా లోని రెసిడెన్షియల్ విద్యాలయాల పక్కాగా నిర్వహణ కు అలాగే వసతులు పరిశీలించేందుకు, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల తో కలిసి తినేందుకు ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నియమించారు జిల్లా లోని ఆయా మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధి లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇతర రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ చేస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని, ఆయా హాస్టల్లో కనీస వసతులు పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అధికారులుగా వివిధ శాఖల అధికారులను నియమించారు. సోమవారం నుంచి మొదలు ఆదివారం వరకు ఒక్కో అధికారి ఒక్కో రోజున తమకు కేటాయించిన రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేసి దాన్ని నాణ్యతను, కనీస వసతులు పరిశీలించనున్నారు.




## వేములవాడలో భక్తుల రద్దీ

**- బద్దిపోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

వేములవాడ, మార్చి 17 (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి శ్రీ బద్దిపోచమ్మ ఆలయాలను సోమవారం భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం శ్రీ బద్ది పోచమ్మ అమ్మ వారికి బోనం సమర్పించడం, కల్లు బెల్లం శాఖ పట్నాలు వేయడం ఇక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని వివిధ మొక్కులు చెల్లించుకుంటు న్నారు. ఈ సందర్భంగా ఆలయాలకు భారీ గా భక్తులు తరలివస్తున్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయడం తో పాటు పారిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే కూల్ వాటర్ బబుల్స్ ద్వారా తాగునీరు అందుబాటు లో ఉంచి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పిస్తున్నారు.





# సి డాక్ సేవల్ని అభినందించిన పలువురు ప్రముఖులు

**ఘనంగా సి డాక్ 39వ స్థాపన దినోత్సవం**

**శాస్త్రవేత్తలు దేశ సాంకేతిక అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలి...**

**ఎలక్ట్రానిక్స్ ఒ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (మీవత్) కార్యదర్శి ఎస్.కృష్ణన్...**

**మాజీ ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్...**

సికింద్రాబాద్, మార్చ్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): సీ-డాక్ భారత ప్రభుత్వానికి కీలకమైన సంస్థగా నిలిచి, ఆధునిక కంప్యూటింగ్ రంగంలో విశేషమైన సేవలు అందిస్తుందని, దేశానికి కీలకమైన సాంకేతిక రంగాల్లో సీ-డాక్ చేస్తున్న సేవలను ప్రముఖులు ఎలక్ట్రానిక్స్ ఒ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ (మీవత్) కార్యదర్శి ఎస్.కృష్ణన్, మాజీ ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ లు అభినందించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని సిఎస్ఐఆర్ - ఐఐసిటి క్యాంపస్ లో భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఒ ఇన్ఫర్మే షన్ టెక్నా లజీ (మీవత్) మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని శాస్త్రీయ సాంకేతిక సంస్థ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూ టింగ్ (సి డాక్), తమ 39వ స్థాపన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలక్ట్రానిక్స్ ఒ ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ కార్యదర్శి ఎస్.కృష్ణన్, మాజీ ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ లు హాజరై మాట్లాడారు. శాస్త్రవేత్తలు దేశ సాంకేతిక అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కొత్త సాంకేతిక ధోరణులకు అనుగుణంగా మారుతూ, పరిశ్రమలతో మరింత బలమైన భాగస్వా మ్యాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. డిజిటల్ స్వావలంబన దిశగా కృషి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఐఎస్ఇఏ వార్షిక మ్యాగజీన్ను ఆవిష్కరించారు. సీ-డాక్ డైరెక్టర్ జనరల్ ఈ. మగేశ్ సంస్థ విజయాలు, స్వదేశీ సాంకేతికత, సంస్థ సాధించిన ముఖ్య విజయాలను వివరించారు.

**టెక్నాలజీ కిరీట రత్నం సి. డాక్**

సీ-డాక్‌ను ఎలక్ట్రానిక్స్ ఒ ఇన్ఫర్మే షన్ టెక్నా లజీ (మీవత్) "కిరీట రత్నం " ప్రభుత్వం, పరిశోధనా సంస్థలు, పలువురు పరిశ్రమల ప్రముఖులు రంధీర్ ఠాకూర్, డి. శ్రీనివాస రెడ్డి, సుదీప్ శ్రీవాస్తవ, రజత్ మూనా, షీనా రాణి, సుదీప్ శ్రీవాస్తవ లు అభివర్ణించారు. ప్రొఫెసర్ రజత్ మూనా, సీ-డాక్ దేశ ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తోందని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉందన్నారు.

ఈ సందర్భంగా సీ-డాక్ సైబర్ భద్రత, ఆరోగ్యం, పరిశ్రమల ఆటోమేషన్, పర్యా వరణ పరిశీలన, డిజిటల్ పాలన వంటి విభిన్న రంగాల్లో ఆధునిక డిజిటల్ ఉత్పత్తులను ఆవిష్కరించింది. ఇవి దేశ సాంకేతిక వ్యవస్థను మరింత బలపరిచి, సురక్షిత మౌలిక సదుపాయాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత విశ్లేషణలు, స్మార్ట్ ఆటోమేషన్, సమగ్ర డిజిటల్ సేవలను అందించడంలో సహాయపడతాయి.

అదేవిధంగా, దేశవ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమ లతో పలు అవగాహన ఒప్పందాలు (మీశీఖం), సహకార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇవి కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, స్మార్ట్ సిటీస్, ఆరోగ్య సాంకేతికతలు, అధునాతన కంప్యూటింగ్, వాతావరణ పరిష్కారాల వంటి రంగాల్లో అభివృద్ధికి దోహదపడతాయి. అనంతరం సీ-డాక్ టెక్నా లజీ ప్రదర్శన ప్రారంభమై, పరిశోధక బృందాలు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించాయి. ముగింపులో "స్వ దేశీ సాంకేతిక అభివృద్ధి -- దేశ నిర్మాణానికి మార్గదర్శ క దిశలు" అనే అంశంపై చర్చ జరిగింది.

**నేడు (మార్చి 18)**

అధునాతన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై నిపుణుల సెషన్లు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యో గులు సీ-డాక్ టెక్నాలజీ ప్రదర్శ నను సందర్శించవచ్చు. ఈ రెండు రోజుల కార్య క్రమం భారతదేశ సాంకేతిక స్వావలంబన దిశగా జ్ఞాన వినిమయం, ఆవిష్కరణలు, వ్యూహాత్మక చర్చలకు ఒక ముఖ్య వేదికగా నిలుస్తుంది.





## గ్రామ సమాఖ్య భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఇల్లంత కుంట మండలం ముస్కాని పేట లో భవన నిర్మాణ పనులు పరిశీలన**



ఇల్లంతకుంట, మార్చి 17 (వాయిస్ టుడే) గ్రామ సమాఖ్య భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు. కావలసిన కార్మికులు, సామగ్రి సిద్ధం చేసుకోవాలని, భవన నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. మండలంలో మంజూరు అయిన అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణాలు సైతం నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. జన గణనలో భాగంగా ఇండ్ల గణనకు చేస్తున్న ప్రక్రియపై ఎంపీడీఓను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ తదితరులు ఉన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధికి చెన్నమనేని వికాస్ రావు ఆత్మీయ సన్మానం



వేములవాడ, మార్చి 17 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కేంద్రంలో బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ శ్రీ చెన్నమనేని వికాస్ రావు ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమా నికి బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథి గా హాజరై డాక్టర్ వికాస్ రావు ని శాలువా తో సన్మానించి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, స్థాయి నాయకులు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ప్రకటించాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముశం రమేష్ డిమాండ్**



సిరిసిల్ల, మార్చి 17 (వాయిస్ టుడే) అసెంబ్లీ బడ్జెట్ సమావేశం లో ప్రభుత్వం ఆశా వర్కర్ల కు కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రకటించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి మూశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లు కనీసం 26000. ప్రకటించాలని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలని ప్రమాద బీమా 50 లక్షలు ఇవ్వాలని, పెండింగ్ జీతాలు వెంటనే అందించాలని, లెప్రసీ సర్వే రద్దు చేయాలని తదితర డిమాండ్ల తో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా రమేష్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు అతి తక్కువ వేతనంతో 24 గంటలు పని చేయడం జరుగుతుంది వారికి సంబంధం లేని పని కూడా ప్రభుత్వం చేయించు కుంటూ శ్రమ దోపిడీకి గురిచేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశాలకు 18 వేలు అమలు చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులు గా నియమి స్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇంతవరకు హామీలు అమలు చేయకుండా పని భారం మాత్రం విపరీతంగా పెంచుతుంది . అధికారుల వేధింపులు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. లెప్రసీ సర్వే వలన ఆశలు అనారోగ్యానికి గురవుతున్నారు టీబి పేషెంట్ ను కుటుంబ సభ్యులు ముట్టుకోవడానికి సంకోచిస్తారు. అలాంటిది వారి తెమడ తీసుకోని పరీక్ష చేయించాలి. పరీక్ష చేయించకుంటే ఉద్యోగం నుండి తొలగిస్తాను బెదిరింపులకు పాల్పడతారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల పనులు ఆశాలతో చేయించుకుంటుంది గాని వారి సమస్యలను పరిష్కరించ డానికి ముందుకు రావడం లేదు ఈ బడ్జెట్ సమావేశంలో ఆశాల డిమాండ్ పరిష్కరించని ఎడల నిరవధిక సమ్మెకు వెళ్లడానికి కూడా ఆశాల సిద్ధంగా ఉన్నారని అన్నారు . ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, జిల్లా అధ్యక్షురాలు ఆదే రజిత,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి. జయశీల, జిల్లా గౌరవ అధ్యక్షులు భారతి, మండల అధ్యక్షులు రాణి, గాయత్రి, జమున .లత. కన్నం లత. లక్ష్మి.. సునంద సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అడుగంటుతున్న భూగర్భ జలాలతో
# ఆగమవుతున్న అన్నదాత

**ప్రత్యేక కథనం:**
**జర్నలిస్ట్ బొల్లి శ్రీనివాస్**

చిగురుమామిడి, మార్చి 17 (వాయిస్ టుడే): వేసవి తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న కొద్దీ గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయి ప్రమాదకరంగా పడిపోతున్నది. ఒకప్పుడు సమృద్ధిగా నీరు అందించిన బావులు, బోర్లు ఇప్పుడు ఎండిపోయే దశకు చేరుకోవడం రైతన్నకు తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. పంటలపై ఆధారపడి జీవించే రైతుల పరిస్థితి ఈ వేసవిలో మరింత సంక్షోభంగా మారుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే అడుగంటిన భూగర్భ జలాల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. యాసంగి వరి పంటలు భారీగా ఎండిపోతుండగా, చేతికి అందాల్సిన పంట కళ్లముందే కరిగిపోతున్న దృశ్యం రైతుల మనసును కలచివేస్తోంది. నిస్సహాయ స్థితికి చేరుకున్న రైతులు ఎండిన పొలాల్లో పశువులను వదిలి మేతకు పంపుతున్నారు. ఒకప్పుడు పచ్చగా కళకళలాడిన వరి చేనులు ఇప్పుడు ఎండిన గడ్డి మైదానాల్లా మారిపోవడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బగా నిలుస్తోంది.



మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో రైతులు ప్రధానంగా బోర్లు, బావులపై ఆధారపడి వరి, మొక్కజొన్న పంటలను సాగు చేస్తుంటారు. అయితే చెరువులు, కుంటలు, బోర్లు ఎండిపోవడంతో పంటలకు చివరి దశలో నీరు అందకపోవడం తీవ్రమైన సమస్యగా మారింది. కోతకు సిద్ధమైన పంటలు కూడా నీటి కొరతతో ఎండిపోవడం రైతులకు మరింత నష్టాన్ని మిగులుస్తోంది.

భారీ పెట్టుబడులు పెట్టిన రైతులు పంట నష్టంతో కంటతడి పెడుతున్నారు. చేతికి రావాల్సిన దిగుబడి లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాక ఆర్థికంగా కుంగిపోతున్నారు. కొందరు రైతులు పొట్ట దశలో ఉన్న వరి పంటలను కాపాడేందుకు బావుల్లో పుడుకతీతలు తీస్తుండగా, మరికొందరు అప్పులు చేసి కొత్త బావులను తవ్వించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ నీటి లభ్యత లేకపోవడం వారి ఆశలను మసకబార్చుతోంది.

వింత ఏమిటంటే, ఇటీవల సమృద్ధిగా వర్షాలు కురిసినప్పటికీ చెరువులు, కుంటల్లో నీటిని చూసి ఆశగా పంటలు వేసిన రైతులకు చివరి దశలో నీరు అందకపోవడం మరో విషాదంగా మారింది. ప్రకృతి అనిశ్చితి, నీటి నిర్వహణ లోపాలు కలిసి రైతన్నను సంక్షోభంలోకి నెట్టాయి.

ఈ పరిస్థితిని అధిగమించడానికి రైతులు నీటి వినియోగంలో మితవ్యయం పాటించడంతో పాటు తక్కువ నీటితో పెరిగే పంటలను సాగు చేయడం, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ విధానాలను అనుసరించడం అత్యవసరం. అలాగే చెరువులు, కుంటలు పునరుద్ధరించడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలి. ఇక ప్రభుత్వం కూడా సమగ్ర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా నదుల నుంచి కాలువల ద్వారా సాగునీటిని అందించే కెనాల్ వ్యవస్థలను విస్తరించడం అత్యవసరం. ఇప్పటికే ఉన్న కాలువలను పునరుద్ధరించడంతో పాటు కొత్త కాలువలను నిర్మించడం ద్వారా భూగర్భ జలాలపై ఆధారపడే పరిస్థితిని తగ్గించవచ్చు.

ప్రత్యేకంగా చిగురుమామిడి మండల రైతుల కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలో గల గౌరవెల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటిని అందించే కెనాల్ వ్యవస్థను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఆ నీరు కాలువల ద్వారా పొలాలకు చేరితే వేలాది ఎకరాలకు ప్రాణాధారం లభించి, భూగర్భ జలాలపై ఆధారపడే పరిస్థితి గణనీయంగా తగ్గుతుంది. కాబట్టి ఈ పనులను వేగవంతం చేసి రైతులకు తక్షణ ఉపశమనం కల్పించాలని ప్రజలు, రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ స్థాయిలో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కూడా కీలకం. రైతులు, ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేస్తేనే ఈ నీటి సంక్షోభాన్ని అధిగమించగలం. రైతు బలపడితేనే దేశం బలపడుతుంది అనే సత్యాన్ని మరువకూడదు. నీటి ప్రతి బొట్టును సంరక్షిస్తూ సమర్థవంతమైన కెనాల్ వ్యవస్థలను అభివృద్ధి చేస్తేనే వ్యవసాయం పునరుజ్జీవం పొందుతుంది. అప్పుడు మాత్రమే రైతన్న ముఖంలో చిరునవ్వు మళ్లీ చిగురిస్తుంది. ఇది కేవలం ఒక సమస్య కాదు --- భవిష్యత్ తరాల కోసం నీటిని కాపాడాల్సిన సమయ సూచిక. సమిష్టి కృషితోనే ఈ సంక్షోభాన్ని అధిగమించి రైతన్నకు నిజమైన ఆశాకిరణం చూపించగలం.



## నాది రోలెక్స్ కాదు.. పదివేల వాచ్

**తప్పుడు ప్రచారాలపై ఆది శ్రీనివాస్ నిప్పులు**
**కేటీఆర్ అండతోనే ఫేక్ అకౌంట్ల దుష్ప్రచారం..**
**అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ ఆగ్రహం**
**దుబాయ్ కేంద్రంగా కుట్రలు..**
**విషప్రచారం చేస్తే సహించేది లేదు: ఆది శ్రీనివాస్ హెచ్చరిక**
**బీసీ నేత ఎదగడం ఇష్టం లేకే వ్యక్తిత్వ దుష్ప్రచారం**
**స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తానన్న ఎమ్మెల్యే**

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 17 (వాయిస్ టుడే); తన పై సోషల్ మీడియా లో జరుగుతున్న వాచ్ వివాదం పై వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు బీఆర్ఎస్ అనుబంధ ఫేక్ అకౌంట్లు చేస్తున్న "రోలెక్స్ వాచ్" దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. తాను ధరించినది రోలెక్స్ వాచ్ కాదని, అది మైఖేల్ కోర్స్ (Michael Kors) బ్రాండ్‌కు చెందిన సాధారణ వాచ్ అని ఆయన స్పష్టం చేశారు. గల్ఫ్ నుంచి వచ్చిన ఒక స్నేహితుడు బహుమతి గా ఇచ్చిన ఈ వాచ్ ధర సుమారు 10,000 నుండి 20,000 మధ్యలో ఉంటుందని, కానీ దీన్ని కావాలనే 97 లక్షల విలువైన రోలెక్స్ వాచ్ గా చూపిస్తూ అబద్ధాలను వ్యాప్తి చేస్తున్నారని మండిపడ్డారు. దుబాయ్ కేంద్రం గా ఫేక్ అకౌంట్లు సృష్టించి, డిఐజి టీవీ (DIG TV) వంటి వేదికల ద్వారా ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కుట్ర పూరితంగా ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక సామాన్య బీసీ వర్గానికి చెందిన వ్యక్తి గా తాను కష్టపడి ఎదిగి అసెంబ్లీకి చేరడం కొందరికి జీర్ణం కావడం లేదని, అందుకే ఇటువంటి నీచమైన ప్రచారాల కు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో తీసిన ఫోటోలను తప్పుగా వాడుకోవడం సభా నియమా లకు విరుద్ధమని, ఈ విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూస్తానని తెలిపారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి నిరాధార ఆరోపణలు ఆపాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కులవృత్తుల వారికి విశ్వకర్మ యోజన స్కీం ఎంతో మేలు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**
**లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ**



కరీంనగర్,మార్చి 17(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా ట్రైనింగ్ పూర్తయిన వారికి కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నగునూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి టూల్ కిట్స్ భాగంగా లబ్దిదారులకు 15000 రూపాయల కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా దేశంలోని లక్షలాది మంది లబ్ధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు.18 రకాల కుల వృత్తుల వారికి శిక్షణతో,సర్టిఫికెట్,మూడు లక్షల వరకు రుణ సదుపాయం,టూల్ కిట్స్ ను ఈ పథకం ద్వారా పొందవచ్చన్నారు. విశ్వకర్మ యోజన స్కీం ఎంతో సత్ఫలితాలను ఇస్తుందని, ఎంతోమందికి ఈ పథకం అండగా నిలిచి ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. కులవృత్తుల ప్రోత్సాహం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అందిస్తున్న విశ్వకర్మ యోజన స్కీంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కులవృత్తులు నిలదుక్కుకోవడానికి విశ్వకర్మ యోజన ద్వారా చేయూతనందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, కరీంనగర్లో స్కీం అమలు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి,కొమురయ్య, గ్రామ సర్పంచ్, సాయిల్ల శ్రావణి, మహేందర్ జిల్లా నాయకులు, కొత్తకొండ దీపక్ తేజ,మైనారిటీ మోర్చా అధ్యక్షులు అఫ్రోజ్,బూత్ అధ్యక్షులు ఆవుల రాజు,వరి అజయ్, సాయిల్ల వినయ్,బీజేపీ నాయకులు దావు సంతోష్,మోహన్ రెడ్డి, హరికృష్ణారెడ్డి,శ్రీనివాస్,హరీష్, వెంకటేష్,సచిన్ సంజయ్, వేణు, మదన్,కుమార్,వెంకటేష్,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేయాలి

**వేములవాడ పొడి వనరుల సేకరణ కేంద్రంలో**
**నూతన యంత్రాల ప్రారంభం**

వేములవాడ, మార్చి 17 (వాయిస్ టుడే) ప్రజల సహకారం తోనే పట్టణాలను పరి శుభ్రం గా ఉంచడం సాధ్యమవుతుందని, పట్టణాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రజలు తడి చెత్త, పొడి చెత్త ను తప్పని సరి గా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వేములవాడ మండలం తెట్టెకుంట శివారు లో వేములవాడ మున్సిపాలిటీ కి సంబంధించిన పొడి వనరుల సేకరణ కేంద్రం లో నూతనంగా సమకూర్చిన యంత్రాలను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, సంబంధిత అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మార్చి 6వ తేదీ నుంచి మున్సిపాలిటీలు, గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పట్టణాల్లో చెత్త సేకరణ, చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేసేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.వేములవాడ మున్సిపాలిటీ కి సంబంధించి ఇప్పటికే పొడి వనరుల సేకరణ కేంద్రం ఉండగా, ఇప్పుడు ఆ కేంద్రంలో ఏజెన్సీ ద్వారా నూతనంగా సమకూర్చిన యంత్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిం చడానికి ఈ యంత్రాలు ఉపయోగపడ తాయని పేర్కొన్నారు.మున్సిపాలిటీ వాహనాల ద్వారా ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరిస్తున్నామని తెలిపారు. సేకరించిన పొడి చెత్తను ఈ కేంద్రానికి తీసుకువచ్చి యంత్రాల సహాయంతో ప్రాసెస్ చేసి కంపోస్ట్ తయారు చేస్తున్నామని చెప్పారు. దీనివల్ల చెత్త నిర్వహణ సక్రమంగా జరిగి పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని వివరించారు.ప్రజలు తమ ఇళ్లలోనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వాహనాల్లో కూడా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు కంపార్ట్ మెంట్ల లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్తను వేరు చేయడం వల్ల రీసైక్లింగ్ ప్రక్రియ సులభమవు తుందని తడి చెత్త, పొడి చెత్త కలిసిపోవడం వల్ల డంపింగ్ యార్డుల్లో సమస్యలు తలెత్తకుండా నివారించ వచ్చని తెలిపారు.ఈ డీఆర్‌సీసీ కేంద్రం లో ఒక బేలింగ్ మెషిన్, ఒక వెయిమెంట్ మెషిన్ ఏర్పాటు చేయగా, ఈ కేంద్రం 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యం తో పనిచేస్తుందని తెలిపారు. అలాగే కంపోస్ట్ కేంద్రం కూడా 15 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు కొక్కుల బాలకృష్ణ, అన్నారం శ్రీనివాస్, తూమ్ మధు, ఎల్ల శ్రీనివాస్, తోట రాజు, కాషా శ్రీనివాస్, మూడపల్లి నీలమ్మ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.





## మల్కపేట సర్పంచ్ చొరవ ఎండి పోతున్న పంటలకు అందిన నీరు

**రిజర్వాయర్ పక్కనే ఉన్నా తీరని దప్పిక..**
**రంగంలోకి దిగిన సర్పంచ్ దేవరాజు**

**ఇరిగేషన్ అధికారులతో చర్చించి**
**పంట పొలాలకు నీటి విడుదల**

కోనరావుపేట, మార్చి 17 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని మల్కపేట గ్రామం లో ఎండిపోతున్న పంట పొలాలను చూసి ఆవేదనలో ఉన్న రైతులకు మల్కపేట గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు అండగా నిలిచారు. మల్కపేట రిజర్వాయర్‌కు అతి సమీపంలో పొలాలు ఉన్నప్పటికీ, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న దారుణ పరిస్థితిని రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. రిజర్వాయర్ పక్కనే ఉండి కూడా పంటలు చేతికి రాకుండా పోతున్నా యని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.?రైతుల విజ్ఞప్తిపై సర్పంచ్ దేవరాజు తక్షణమే స్పందించారు. జిల్లా ఇరిగేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితిని వివరించారు. కాలువ ద్వారా నీటిని అందించి పంటలను కాపాడాలని కోరడంతో అధికారులు సానుకూలంగా స్పందించారు. హుటాహుటిన కాలువ పక్కన ఉన్న ఒర్రె ద్వారా రిజర్వాయర్ కింద ఉన్న పొలాలకు నీటిని విడుదల చేయించారు. సకాలంలో నీరు అందడంతో ఎండిపోతున్న పంటలకు జీవం పోసినట్లయిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పరిష్కరించిన సర్పంచ్ బోయిని దేవరాజు కు గ్రామ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల హామీల కార్యాచరణ ప్రకటించాలి

**కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**

వేములవాడ, మార్చి 17 (వాయిస్ టుడే) తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ లో మంగళవారం జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (ఴఖఫీ) ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అనుమతితో తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇప్పుడు జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి సంబంధిత మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి , దుద్దిల్ల శ్రీధర్ బాబు కి సహచర మంత్రులు అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేసి కార్యాచరణ ప్రకటించాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు కవులు రచయితలు కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు వెన్నమల్ల వెంకటేష్ పాల్గొన్నారు.



## వేములవాడలో శ్రీ రామనవమి వేడుకలకు శ్రీకారం.. పోస్టర్ల విడుదల

వేములవాడ, మార్చి 17 (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యం లో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి.శ్రీ రామ నవమి సందర్భం గా మార్చి 27, 2025 శుక్రవారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు.అలాగే ఉగాది పండుగ సందర్భం గా మార్చి 19, 2026 గురువారం సాయంత్రం 4.30ని.లకు పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల ప్రచారార్థం జిల్లా వ్యాప్తం గా పోస్టర్ల పంపిణీ చేపట్టారు. ఇందు లో భాగంగా మొదటి వాల్ పోస్టర్ ను ఆలయ ప్రాంగణం లోని ప్రోటోకాల్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్లు నరాల రాజు, సింహాచారి తదితర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు

బోయినపల్లి మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి) : విలాసాగర్ గ్రామంలోని రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య,ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నిపుణులు రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, రసాయన రహిత సాగు విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందే పద్ధతులపై వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్య,ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు, గ్రామ వార్డు సభ్యులు గోల్కొండ సూరి,కొంకటి సతీష్,దయ్యాల రేణుక,దమ్మ వెంకట రమణ, జోగు శంకర్, గంగాధర శ్రీకాంత్,సుంకపాక అనిల్ మరియు మండల వ్యవసాయా ధికారి ప్రణీత,ఏ.ఈ.వో రజిత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతం పెరిగి, ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని నిపుణులు తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
బుధవారం 18 మార్చి 2026



## రేకుర్తి వైద్యశాలను సందర్శించిన ఐడిబిఐ ఆఫీసర్ అన్వర్

కరీంనగర్:మార్చి 17(వాయిస్ టుడే): రేకుర్తి కంటి ఆసుపత్రిలో సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేసిన పనులను ఐడిబిఐ ఆఫీసర్ సిఎస్ఆర్ మేనేజర్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్ పరిశీలించారు.ఐడిబిఐ బ్యాంకు నుండి సిఎస్ఆర్ గ్రాంట్ ద్వారా డొనేట్ చేసిన ?74,08,700 ఖర్చు చేసిన విధానంతో సంతృప్తి చెందారు. భవిష్యత్తులో రేకుర్తి కంటి ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తామని తెలియచేశారు.సిఎస్ఆర్ గ్రాంట్ ద్వారా వైద్య మరియు విద్య గురించి సహకరిస్తామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి,ట్రస్టు సభ్యులు కోల అన్నా రెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ సాంకేతిక యాజమాన్యంపై అవగాహన

బోయినపల్లి మార్చి 17 (వాయిస్ టుడే ప్రతినిధి) : బోయినిపల్లి మండలంలోని బోయినిపల్లి రైతు వేదికలో ఈ రోజు ఆత్మా( వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ) ఆధ్వర్యంలో 30 మంది రైతులకి శిక్షణా కార్యక్రమశీ వ్యవసాయ అధికారి ప్రణీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పాడి పశువుల పెంపకం, పాల ఉత్పత్తి మెరుగుపరచడం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహం మరియు యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులకు వ్యవసాయంలో కొత్త పద్ధతులు అవలంబించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడం మరియు మంచి దిగుబడులు సాధించుకోవడం గురించి వివరించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ మరియు సహజ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడే విధానం గురించి సూచనలు ఇచ్చారు.పశువులలో మేలు రకాలు, పశు గ్రాసం పెంపకం, పాల ఉత్పత్తి లో మెలకువలు, వ్యాధులు వాటి నియంత్రణ మొదలగునవి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సర్పంచ్ నల్లమోహన్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, వ్యవసాయ అధికారి ప్రణీత ,వెటర్నరీ అధికారి సతీష్, రైతులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

**– జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**

జమ్మికుంట, మార్చి 17 (వాయిస్ టుడే): బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా లో ధర్నా నిర్వహించి, బైక్ ర్యాలీగా తహశీల్దార్ ఆఫీస్ కి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, స్థానిక ప్రజా సమస్యలను పరిష్కారించాలని వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కనుమల్ల గణపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి 27 నెలలు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల్లో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలేదని, మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు నెలకు 2500 రూపాయలు, కళ్యాణలక్ష్మి తో పాటు తులం బంగారం, ఇంటర్ విద్యార్థినిలకీ స్కూటీ, రైతులకు రైతు భరోసా కింద సంవత్సరానికి 15000 రూపాయలు, నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు, కొత్త పెన్షన్ మరియు పెన్షన్ రెండు వేల రూపాయలను నాలుగు వేలకు పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డి పరిపాలన చాతకావడం లేదని వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కైలాసకొటి గణేష్, గుర్రం పరుశురాం, తుర్పాటి శంకర్, కొరె రవి, అప్పం మధు, మోతె స్వామి, రాకేష్ ఠాకూర్, తిరుపతి యాదవ్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, అడువాల శ్రీధర్, కేస స్వరూప, రాయబారపు సురేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, మేడిపల్లి మహేష్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నగర అభివృద్ధికి నిధులు కేటాయించండి

**సుడా చైర్మన్‌ను కలిసిన కార్పొరేటర్లు**

**సానుకూలంగా స్పందించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్, మార్చి17(వాయిస్ టుడే): డివిజన్లలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని పలువురు కార్పొరేటర్లు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి కోరారు.కొన్ని ప్రాంతాల్లో అత్యవసరంగా పనులు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు రోడ్లు డ్రైనేజీలు లేక పాతవి దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సుడా నిధులు కూడా వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టాలని నరేందర్ రెడ్డిని కోరారు.అందుకు సానుకూలంగా స్పందించిన సుడా చైర్మన్ ఇప్పటివరకే నగరంలో అంతర్గత రోడ్లు,డ్రైనేజీలు,హైమాస్ లైట్లు మరియు పలు ప్రాంతాల సుందరీకరణ తదితర పనులను 20 కోట్ల పైన వెచ్చించామని తప్పకుండా అవసరమైన చోట పనులు చేపడుతామని సమస్యలు గుర్తించి ఎక్కడెక్కడ అవసరమో ఇంజనీరింగ్ అధికారులకు తెలియజేయజేస్తే టెండర్లు పిలిచి కార్పొరేటర్లు పిలిచి పనులు చేపడుతామని పేర్కొన్నారు. సుడా చైర్మన్ ను కలిసిన వారిలో కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్,కార్పొరేటర్లు మల్లిఖార్జున రాజేందర్,చాడగొండ బుచ్చిరెడ్డి,గంట శ్రీనివాస్,వరాల నర్సింగం,పర్వతం మల్లేశం,కాంతాల జగన్ రెడ్డి,పడిశెట్టి భూమయ్య,ఆకుల ఉదయ్ ఉన్నారు.

# కల్వల ప్రాజెక్ట్ మరమ్మత్తుల విషయంలో ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదు

**రైతుల సమస్యలు పరిష్కారంలో ఎమ్మెల్యే విఫలం**

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



కరీంనగర్, మార్చి 17(వాయిస్ టుడే): జిల్లాలో మానకొండూర్, హుజురాబాద్ నియోజకవర్గాలలో రైతులకు ఉపయోగపడే కల్వల ప్రాజెక్ట్ మత్తడి కొట్టుకుపోయి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కనీస మరమ్మత్తులు చెయ్యక పోవడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి జిల్లా శాఖ ఆద్వర్యంలో ఎల్ఎండి కాలనీలో గల జిల్లా ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారలకు వినతిపత్రం అందజేసి జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి రైతులన్నా,వ్యవసాయం అన్న ఇష్టం లేదని అందుకే కల్వల ప్రాజెక్ట్ మత్తడికి మరమ్మత్తులు చేయడం లేదని విమర్శించారు.కల్వల ప్రాజెక్ట్ మత్తడి కొట్టుకుపోయి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ దానికి మరమ్మత్తులు చేయక తాత్సారం చేస్తూ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా రైతులను నోళ్ళల్లో మట్టి కొడుతుంది.నియోజకవర్గాల శాసనసభ్యులు రైతులను పట్టించుకోకుండా కేవలం తమ రాజకీయ పబ్బం గడుపు కోవడానికి, అక్రమ సంపాదన కోసం చూసుకుంటున్నారే తప్ప రైతుల సమస్యల పైన వారు చిత్తశుద్ధితో దృష్టి పెట్టడం లేదు వీణవంక శంకరపట్నం మండలాల పరిధిలో అనేక గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందించేటువంటి ఏకైక ప్రాజెక్టు కల్వల దీని ద్వారా అనేక ఎకరాలలో రైతుల తమ పంటను సాగు చేసే అవకాశం ఉంది అలాంటి ప్రాజెక్ట్ కొట్టుకుని పోతే దాన్ని మరమ్మత్తులు చేయించి రైతులకు ఇంకా ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. తెలంగాణ జాగృతి కల్వల ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేసే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టేదిలేదు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజులలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఇల్లును,రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యాలయాన్ని రైతులతో కలిసి ముట్టడిస్తామని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల జాగృతి నాయకులు బుడిగె పర్శారం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి,జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్,జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్,వారాల శ్రీనివాస్, గాలిపల్లి రత్నాకర్ చారి,బసవేణి రాజేందర్,గాడిచర్ల కొమరయ్య, ఉల్లేందుల నరేష్,అలిశెట్టి అజేయ్, గర్శకుర్తి విద్యాసాగర్,గుంజపడుగు పవన్ కుమార్,పుసాల పవన్,మహిళ నాయకురాలు యం డి సల్మ,బశెట్టి కృష్ణవేణి,జంగ అపర్ణ,పుల్లరి అంజలి, రోజా రెడ్డి,పోన్నం శిరీష ,ఐలా ప్రసన్న, హరిష్,ఓర్గల శేఖర్,మేస మహేష్ పాల్గొన్నారు.



## హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు

కరీంనగర్, మార్చి 17(వాయిస్ టుడే): సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూసమ్మేలనసమితిగా ఈ కమిటీకి ఈ సందర్భంగా నామకరణం చేశారు.పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి.కమిటీకి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్,కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్,కోశాధికారిగా గండ్ర సత్యనారాయణ,మహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత,ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు. చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి,మండల కార్యవాహ మాదాసు విక్రమ్,మండల వ్యవస్థాప్రముఖ్ తాడెం ఐలయ్య,శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్**

కరీంనగర్, మార్చి 17(వాయిస్ టుడే): గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల 48 గంటల నిరవధిక దీక్ష శిబిరాన్ని సందర్శించి, వారికి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయలేదని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశ వర్కర్ల వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన అనేక హామీలు నేటికీ అమలు కాలేదు అన్నారు.వచ్చే బడ్జెట్ సమావేశాల్లో నెలకు 18000 ఫిక్స్డ్వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లెప్రసీ సర్వే డబ్బులు,పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ డబ్బులు చెల్లించాలన్నారు.గత హామీ మేరకు 50 లక్షల ఇన్సూరెన్స్,50 వేల ఖర్చులు ఇవ్వాలన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అర్హులైన వారిని ఏఎన్ఎంలుగా నియమించాలన్నారు. ప్రసూతి సెలవులు కల్పించి మహిళలకు అండగా నిలవాలన్నారు. ఆశ వర్కర్లు చేస్తున్న న్యాయమైన డిమాండ్ల సాధనకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం అండగా ఉంటుందన్నారు.ప్రత్యక్ష పోరాటాల్లో సైతం పాల్గొంటామన్నారు.

## జనగణనపై పూర్తి అవగాహనతో ముందుకెళ్లాలి

**శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్, మార్చి17(వాయిస్ టుడే):జనగణన-2027 కోసం ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు.2027 జనగణనపై అధికారులకు కలెక్టరేట్ లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈనెల 15 నుండి చార్జ్ ఆఫీసర్లు,అదనపు ఛార్జ్ అధికారులు,జిల్లా అదనపు సెన్సెస్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జన గణన కోసం సూచించిన ఆప్ రిజిస్ట్రేషన్,పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు.క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వస్తుంటాయని, ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకొని పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అన్నారు.టెక్నికల్ అంశాలు, నియమ నిబంధనలు స్పష్టంగా తెలుసుకోవాలని, నవీకరించినమార్గదర్శకాలను పాటించాలని అధికారులకు సూచించారు. శిక్షణ ఇచ్చేవారు అధికారుల సందేహాలు నివృత్తి చేయాలని,ప్రతి అంశంపై క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. మండల చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనకు చార్జ్ అధికారులుగా నాయబ్ తహసిల్దార్లు,పట్టణ చార్జ్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, అదనపు ఛార్జ్ అధికారులుగా టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులుగా పలువురు జిల్లా స్థాయి అధికారులు శిక్షణ పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్,జడ్పీ సీఈవో శ్రీనివాస్,జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్,సిపిఓ రామ్ దత్తారెడ్డి ఉన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రంజాన్ తోఫా పంపిణీతో ప్రభుత్వ మానవీయ స్పర్శ**

చిగురుమామిడి, మార్చి 17 (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగుతోందని ఉల్లంపల్లి గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ తెలిపారు. పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గ్రామంలోని కాష తుర్క మసీదు ప్రాంగణంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకుంటూ, వారి జీవితాల్లో ఆనందాన్ని నింపే దిశగా కృషి చేస్తోందన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేసే ముస్లిం సోదరులకు ఈ తోఫా ఎంతో ఉపయోగకరంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని పేర్కొన్నారు. రంజాన్ పండుగ త్యాగం, సహనం, దానం, సోదరభావానికి ప్రతీక అని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ తోఫా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడటమే కాకుండా, వారి ఆనందాన్ని మరింత రెట్టింపు చేస్తుందని చెప్పారు. గ్రామంలో సామరస్య వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని పేర్కొంటూ, ఉల్లంపల్లి గ్రామ ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రచార కార్యదర్శి చిటుమల్ల రవీందర్, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్, వార్డు సభ్యుడు సయ్యద్ షరీఫ్, ఆర్ఐ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, జిపిఓ రాములు, చీమూర్తి నర్సయ్య, ఎస్‌డీ కమాల్, అలీఫ్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బతికుండగానే చంపేశారు: 8 ఏళ్లుగా ‘నేను ఉన్నాను’ అని నిరూపించుకోలేకపోతున్న బాధితురాలు!”

**– రికార్డుల్లో ‘మరణం’.. కళ్లముందు కనిపిస్తున్నా కనికరించని అధికారులు. ఎనిమిదేళ్లుగా పెన్షన్ రాక, ఆఫీసుల చుట్టూ తిరగలేక వృద్ధురాలి ఆవేదన.”**



కోనరావుపేట ,మార్చి 17( వాయిస్ టుడే ):ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో పేద ప్రజల జీవితాలు ఎంతగానో దెబ్బతీస్తుంది. ప్రభుత్వ రికార్డుల లోపాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరి కలిసి ఒక వృద్ధురాలిని బతికుండగానే చనిపోయినట్లు ప్రభుత్వ రికార్డులలో నమోదు చేసి ఆమె జీవితాన్ని నరకంగా మార్చిన హృదయ విదారక సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన మాదాసు నర్సవ్వ ఫ/శీ నర్సయ్య (73) అనే వృద్ధురాలు బతికుండగానే అధికారికంగా రికార్డులో “చనిపోయినట్లు” చూపించబడుతూ గత 8 ఏళ్లుగా పెన్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగి తన గోడు వెళ్లబోసుకున్నా ఫలితం లేకపోయింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త మాదాసు నర్సయ్య 2018 సంవత్సరంలో చనిపోగా.. అప్పటికే ఆయన వికలాంగుడి పింఛన్ వస్తుంది. ఆయన చనిపోయాక ఆ పింఛన్ కాస్త ఆగిపోయింది. నా భర్త చనిపోయాడు, ఆ పింఛన్ నాకు చేయూతని అని నేను అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగితే మండల ఆఫీసులో అధికారులు కంప్యూటర్లో చూసి రికార్డ్స్ లో నువ్వే చనిపోయినట్లు ఉంది అమ్మ అని అన్నారు.నేను చనిపోవడం ఏంటి సార్ నేను బతికే ఉన్నా అని అంటే ఏమో అమ్మ ఇందులో నువ్వే చనిపోయినట్లు ఉంది అని అనడంతో అప్పటి నుండి ఇప్పటిదాకా నేను అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్న.. ఆ రికార్డు సరిచేయడం లేదు.. బతికుండగానే చంపేసి నాకు వచ్చే ఫించన్ కూడా రాకుండా చేశారు. ఇప్పటికీ కూడా మా కంప్యూటర్లో నువ్వు చనిపోయినట్లే ఉంది అమ్మ మేమే చేయమంటావు, సైట్ ఓపెన్ కావడం లేదు అని అధికారులు 8 ఏళ్లుగా చెప్తూ మాట దాటేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేసిన 8 ఏళ్లుగా అధికారులు అమ్మతో నువ్వు చనిపోయినట్లే ఉంది అని చెప్పే సమాధానంతో ఆ అమ్మ బతికుండగానే ఆఫీసుల చుట్టూ తిరిగి నిజంగానే చనిపోయేలా ఉన్న అని గోడు వెళ్ళబోసుకుంది. ఒక వ్యక్తి బతికుండగానే చనిపోయినట్లు ప్రభుత్వ రికార్డులలో నమోదు చేసి 8 ఏళ్లు గడుస్తున్నా ఆ రికార్డు నుండి ఆమె పేరు తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. ఆమె వెళ్ళినప్పుడల్లా నువ్వే చనిపోయావు మేమే చేయమంటావు అని దాటేస్తూ వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై, ఆ ప్రభుత్వ రికార్డులలో తప్పుడు ధృవీకరణ నమోదు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకొని నర్సవ్వ 8 ఏండ్ల నిరీక్షణకు న్యాయం చేయాలని స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ బాధితు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# జిల్లాలో చారిత్రక, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి చర్యలు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**అధికారులతో డిస్ట్రిక్ట్ టూరిజం ప్రమోషన్ కౌన్సిల్ సమావేశం**

హనుమకొండ,వాయిస్ టుడే: జిల్లాతో పాటు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని పర్యాటక,చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ కుడా కార్యాలయంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ టూరిజం ప్రమోషన్ కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని చారిత్రక,పర్యాటక ప్రదేశాల గురించి జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ జిల్లా కలెక్టర్ కు వివరించారు. చారిత్రక,పర్యాటక ప్రదేశాల విశిష్టతల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రీజినల్ సైన్స్ సెంటర్ లో విద్యార్థుల కోసం నూతన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఎర్రగట్టుగుట్ట వద్ద సుందరీకరణ, స్టోన్ పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పద్మాక్షి దేవాలయానికి సంబంధించి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న త్రికుటాల యాలను పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దాలన్నారు. కటాక్షపూర్ వద్ద ఉన్న చెరువు సుందరీకరణ బోటింగ్ సౌకర్యాన్ని కల్పించాలని,అదేవిధంగా కాకతీయుల కాలంలో నిర్మించిన ఆలయ పరిసరాలను హెరిటేజ్ పార్కుగా తీర్చిదిద్దాలన్నారు. దేవునూరు ఫారెస్ట్ వద్ద ఎకో టూరిజం డెవలప్మెంట్ లో భాగంగా ట్రిక్కింగ్,సైక్లింగ్,మెడిటేషన్ సెంటర్,నైట్ స్టే వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. రాంపూర్ సమీపంలోని ఆక్సిజన్ పార్కును పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నారు. పర్యాటక ప్రాంతాల పరిరక్షణ కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించేవిధంగా పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ జిల్లా కలెక్టర్ ను కోరారు. ధర్మసాగర్, హసన్‌పర్తి,కటాక్ష పూర్,వడ్డేపల్లి చెరువు లలో బోటింగ్ సౌకర్యం కోసం కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సమావేశంలో కుడా సీపీవో అజిత్ రెడ్డి,ఈఈ భీమ్ రావు,ఎన్ఐటీ విశ్రాంత ప్రొఫెసర్ పాండురంగ రావు,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమకళ,గ్రేటర్ మున్సిపల్ సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి,ఫారెస్ట్ అధికారి మయూరి,రాష్ట్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రికార్డు స్థాయిలో అంగండి వేలం... రూపాయలు 55.35లక్షలు

జమ్మికుంట, మార్చి 17 (వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ మొలుగు ప్రశాంత్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ అంగడి వేలం పాట 55లక్షల 35వేలకు పరకాల గ్రామానికి చెందిన పోరండ్ల రమేష్ దక్కించుకున్నాడు. గతంలో (2025-26) 40లక్షల 61వేలకు ఇదే పోరండ్ల రమేష్ దక్కించుకోగా, నేడు నిర్వహించిన వేలం పాటలో పోటాపోటీగా వేలం పాట పాడి పోరండ్ల రమేష్ 55లక్షల 35వేలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ ఐ భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో 10 కే రన్

నాగార్జునసాగర్, మార్చ్ 17, (వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం నాగార్జునసాగర్ లోని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్ పి ఎఫ్) ఆధ్వర్యంలో 10 కేఎం వన్ నిర్వహించారు , ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డివి భాస్కరరావు, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలోఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లకరా ఆదేశాల మేరకు నిర్వహించిన 10 కేఎం రన్ కార్యక్రమాన్ని పైలాన్ పిల్లర్ వద్ద నుంచి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి వారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు దీనిలో భాగంగానే స్వచ్ఛభారత్ రక్తదాన శిబిరం అనాధ పిల్లలకు పేదవారికి దుస్తులు పంపిణీ ఆహార పదార్థాల అందజేత వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అంతేకాక నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లుగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాగార్జున్ సాగర్ జెన్ కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్టు భద్రత విభాగం, మిర్యాలగూడ కు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ, చెస్ట్ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు... ఆకట్టుకున్న స్వయం పాలన దినోత్సవం

ఝరాసంగం, మార్చి 17 (వాయిస్ టుడే) : రాయికోడ్ మండల కేంద్రానికి సమీపంలోని నాగన్‌పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ సహచరులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు స్వయం అభివృద్ధిపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు, హిందీ పాఠాలను బోధించడంతో పాటు భక్తిగీతాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు.

## శిశుగృహ పిల్లలకు సమర్థవంతంగా సేవలందించాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**

**సిద్ధిపేట జిల్లా వాసులకు కలెక్టర్ చేతుల మీదుగా శిశువు దత్తత**



హనుమకొండ (వాయిస్ టుడే) : శిశుగృహంలో పిల్లలకు శుభ్రమైన,సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సంబంధిత అధికారులకు సూచించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న శిశుగృహ (ప్రత్యేక దత్తత విభాగం--SAA), జిల్లా బాలల సంరక్షణ సేవలు (ఐజూఖ) కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు. ఈ సందర్భంగా శిశుగృహంలోని సదుపాయాలు,బాలల సంరక్షణ,పోషణ,ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులతో మమేకమై వారి ఆరోగ్యం,ఆహారం,సంరక్షణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రత్యేక దత్తత ప్రక్రియ పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు. అలాగే జిల్లా బాలల సంరక్షణ సేవల ద్వారా అవసరమైన సహాయం ప్రతి బాలుడికి అందేలా కృషి చేయాలని,సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. కాగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (జూ=ూ) నిబంధనలకు అనుగుణంగా సిద్ధిపేట జిల్లా ఇందిరమ్మ కాలానికి చెందిన అర్హులైన దంపతులు జూపల్లి రాజు లక్ష్మీ దంపతులకు మూడు నెలల మగ శిశువును చట్టబద్ధమైన దత్తత కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం.విశ్వజ,ఇంచార్జి డిసిపివో ఎస్.ప్రవీణ్ కుమార్,శిశు గృహ ఇంచార్జి మేనేజర్ మాధవి,సోషల్ వర్కర్ సంగి చైతన్య,తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని మృతికి యాజమాన్యమే కారణం

**తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 17: బాసర మండల కేంద్రంలోనీ ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని మల్లిపూడి తేజస్వనీ మృతికి యూనివర్సిటీ యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ఆరోపించారు. విద్యార్థినికి సకాలంలో సరైన వైద్యం అందించడంలో యూనివర్సిటీ యంత్రాంగం విఫలమైందని ఆయన విమర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో పెద్ద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలనే స్పృహ కూడా వీసీకి లేదని, టెక్నికల్ అంశాలపైనే దృష్టి సారించి, విద్యార్థి ప్రాణాలను బలిగొన్నారని రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత లబ్ధి, డబ్బు సంపాదన పక్కన పెట్టి, విద్యార్థుల ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేయాలని, మెరుగైన వైద్య పరికరాలు, అర్హత కలిగిన వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ప్రయోజనం పొందాలనే ఆశతో బాసర ట్రిపుల్ ఐటీకి వచ్చిన విద్యార్థులు శవాలుగా తిరిగి వెళ్లడం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. మరణించిన విద్యార్థిని మల్లిపూడి తేజస్వనీ కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసీరామ్ డిమాండ్ చేసింది. యూనివర్సిటీని నడిపే సామర్థ్యం లేకపోతే వీసీ వెంటనే రాజీనామా చేయాలని పల్లపు తులసీరామ్ అన్నారు. మెస్ కాంట్రాక్టులు తీసుకున్న వారికి రక్షణ కల్పించే వీసీ, విద్యార్థుల ప్రాణాల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే ముసుగు తొలగించి, బాసర ట్రిపుల్ ఐటీని కాపాడుకుంటామని ఆయన హెచ్చరించారు.



## యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

నాగార్జునసాగర్ మార్చ్ 17 వాయిస్ టుడే: నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మైనారిటీ మరియు యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు,పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠతో నెల రోజులు ఉపవాసాలు ఉండి జరుపుకోనున్న రంజాన్ పండుగను అందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో పేద ముస్లీం మైనారిటీ లకు రంజాన్ తోఫాను మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో 30 మంది ముస్లిం కుటుంబాలకు అందచేశారు, అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్ కు చెందిన మహమ్మద్ గని 30 మంది ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని పవిత్ర రంజాన్ పండుగ వేళ అందరి కుటుంబాలలో సంతోషం నింపాలనే లక్ష్యంతో ముస్లిం మైనారిటీ, యూనిటీ ఆఫ్ ఉమ్మహ్ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే పేద ముస్లిం కుటుంబాలకు అండగా నిలవాలని ఉద్దేశంతో గత రెండు సంవత్సరాలుగా ఈ రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి వహీద్, ఎస్ డి జానీ, ఎండి తాజుద్దీన్, ఎండి రషీద్, ఎస్ డి షబ్బీర్, ఎండి గని, ఎస్.కె సుభాని, ఎస్ కే భాష, ఎస్ డి ఇబ్రహీం, ఎంఎ నసీర్, ఎస్.కె షరీఫ్, ఎస్.కె.అస్గర్, షఫీ, జి నజీరుద్దీన్, ఎస్ డి నజీరుద్దీన్ ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి హాస్పిటల్ తనిఖీ.. షోకాస్ నోటీసులు జారీ

**జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

తొర్రూరు , మార్చి 17 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్‌ను (డాక్టర్ పి కిరణ్ కుమార్) జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఆసుపత్రి, సంబంధిత వైద్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ నిమిత్తంఈతనిఖీచేపట్టారు.అయితే, తనిఖీకి వెళ్లిన సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా అక్కడ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందించినట్లుజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితెలిపారు.ఆయనమాట్లాడుతూ, ఆసుపత్రుల నిర్వహణలో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబడదని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆసుపత్రి యాజమాన్యం మరియు సిబ్బందిపై ఉందని తెలిపారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## యువత చేతుల్లో దేశ భవిత

**- యువ భారత్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్**

తొర్రూరు మార్చ్ 17 (వాయిస్ టుడే) : యువతతోనే దేశ భవిష్యత్తు సాధ్యమని యువ భారత్ సంస్థ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. యువ భారత్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెలికట్టలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం చేపట్టారు. ఎస్సై జి. ఉపేందర్, వెలికట్ట, నాంచారిమడూరు, ఈదులకుంట తండా, భోజ్యతండా, టీక్యా తండాల సర్పంచులు బందు శ్రీనివాస్, బంగారు రమేష్, బానోతు రజిని, మాలోతు మౌనిక, జాటోతు భోజులతో కలిసి యువతకు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. అన్వేష్ మాట్లాడుతూ... యువత తమలోని శక్తియుక్తులను వెలికితీసి, కాలానికి తగిన నైపుణ్యాలను పుణికిపుచ్చుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. మానవ వనరుల ఆధారిత ఆర్థిక వ్యవస్థకు యువత పునాది వంటిదన్నారు.



## ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు

**మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య చొరవ**

ముదిగొండ, మార్చి 17 వాయిస్ టుడే : న్యూ లక్ష్మీపురం గ్రామ అభివృద్ధి కోసం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి నుండి ప్రత్యేకంగా మంజూరు చేయించిన 6 లక్షల రూపాయల ఎంపీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన మంగళవారం స్వయంగా ప్రారంభించారు.గ్రామస్తుల సమస్యలను గుర్తించి, ఎంపీ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో కన్నయ్య కీలక పాత్ర పోషించారు. పనులు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామస్తుల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మార్తి వీరయ్య, గ్రామ ప్రముఖులు ఎర్రగడ్డ ఉపేందర్, శేషం రామారావు, పేరం గోపి, కన్నోజు నాగాచారి, ఎర్రగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కన్నయ్య కృషితో పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## వల్లభిలో భక్తిశ్రద్ధలతో షబ్-ఎ-ఖదర్ వేడుకలు

**ఖురాన్ పూర్తి చేసిన మౌలానా ఖాసీంకు ఘన సన్మానం**

ముదిగొండ, మార్చి 17 వాయిస్ టుడే : మండల పరిధిలోని వల్లభి గ్రామంలో గల మసీద్-ఏ-మదీనాలో షబ్-ఎ-ఖదర్ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా నిర్వహించారు. రంజాన్ మాసంలో అత్యంత పవిత్రమైన 27వ రాత్రి సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు (దువా) చేపట్టారు. ఈ ఏడాది రంజాన్ ప్రారంభమైన 27 రోజులలోనే పవిత్ర ఖురాన్ గ్రంథ పారాయణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, మౌలానా ఖాసీంను గ్రామ ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు.ఆధ్యాత్మిక మార్గంలో ఖురాన్ పఠనాన్ని పూర్తి చేసినందుకు గాను వారిని శాలువాతో సత్కరించి పూల దండ వేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జాన్ పాషా, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్, షేక్ దావల్ సాహెబ్, షేక్ జానీ, షేక్ అన్వర్ తో పాటు గ్రామ ముస్లిం పెద్దలు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు మరియు యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరికీ శుభం కలగాలని మౌలానా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి విబిఎన్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



నాగార్జునసాగర్ , మార్చ్ 17 ( వాయిస్ టుడే): హిల్ కాలనీకి చెందిన పోలోజు సైదాచారి లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం స్థానికుల ద్వారా తెలుసుకొని విబిఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి నినన్ మంగళవారం హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్ వద్ద సైదాచారి తండ్రి పోలోజు శ్రీనివాసాచారి నీ కలసి ఆర్థిక సహాయం అందజేశారు. సైదాచారి ఆరోగ్య విషయమై ఓవైసీ హాస్పిటల్ డాక్టర్లను సంప్రదించగా ప్రస్తుతం సైదాచారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని త్వరలోనే ఐసీయూ నుంచి జనరల్ వార్డుకు షిఫ్ట్ చేయనున్నట్లుగా తెలిపారన్నారు. దాసరి నినన్ మాట్లాడుతూ సైదాచారి వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు అవుతుందని కావున దాతలు సహకరించి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించగలరని కోరారు. విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో విబిఎన్ ఫౌండేషన్ సంస్థ ముందు ఉంటుందని అన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**